నగర ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు



● మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ అస్తిత్వానికి సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ పండుగని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బతుకమ్మ పండుగ మహిళల పండగని, ఈ సందర్భంగా మహిళలందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి పూలను దేవతగా కొలిచి ఆరాధించే బతుకమ్మ పండుగ ప్రపంచవ్యాప్తంగా సంస్కృతి సాంప్రదాయాల్లో ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. ప్రకృతి మాత ప్రజలందరి జీవితాలలో సుఖ, సంతోషాలు తీసుకురావాలని మేయర్ ఆకాంక్షించారు.

మహిళా సామూహిక శక్తికి ప్రతిబింబం బతుకమ్మ

● జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళా సామూహిక శక్తికి, ఐక్యతకు ప్రతిబింబం బతుకమ్మ పండుగని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట పేర్కొన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకమైనదని, ఈ పండగ అందరి కుటుం బాల్లో సిరి సంపదలు, సుఖశాంతులను నింపాలని కోరారు. బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

అతి తక్కువ ఖర్చుతో విదేశాల్లో ఎంబీబీఎస్ అభినందనీయం

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నవతెలంగాణ-అంబర్‌పేట

అతి తక్కువ ఖర్చుతో విదేశాల్లో ఎంబీబీఎస్ వైద్యవిద్య అందిస్తున్న జీవీకే ఎడ్యుటెక్ సంస్థను, డైరెక్టర్ గుండాల విద్య కుమార్‌ను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అభినందించారు. బుధవారం అంబర్‌పేటలో జీవీకే ఎడ్యుటెక్ 7వార్షిక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి తదితరులు హాజరై మాట్లాడారు. జీవీకే సంస్థ ద్వారా అతి తక్కువ ఖర్చుతో 3000 మంది పైగా విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. జీవీకే సంస్థ ఎడ్యుటెక్ డైరెక్టర్ గుండాల విద్యా కుమార్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి విద్యార్థులకు రెండు కోట్ల



ఖర్చు చేసి పదిమంది విద్యార్థులను ఉచితంగా చదివిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఈ సంస్థ వరం లాంటిదని, వైద్యులుగా తీర్చిదిద్దేందుకు గొప్ప అవకాశం కల్పిస్తుందని, విద్యార్థినీ విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విదేశాల్లో డాక్టరేట్ పూర్తి చేసిన వైద్య విద్యార్థులు (ఏం.సి.ఐ) మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పాసై ఇండియా లైసెన్సును తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి సత్కరించారు.

బెంగళూరులో అనుసరిస్తున్న విధానాలపై ప్రజెంటేషన్

● డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై హైడ్రా సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో వరదలు, కారణాలు, ఉపశమన చర్యలు (డిజాస్టర్ మేనేజ్‌మెంట్)పై బుధవారం హైడ్రా కార్యాలయంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చెరువుల పరిరక్షణ, భారీ వర్షాల వల్ల చోటు చేసుకుంటున్న ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ అంశాలపై చర్చించారు. కర్ణాటక రాష్ట్ర ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ, బెంగళూరులో అనుసరిస్తున్న విధానా లపై కేంద్రం మాజీ డైరెక్టర్ డా. జీఎస్ శ్రీనివాస్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బెంగళూరుతో పాటు, దేశంలోని ఇతర పట్టణాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి సమన్వయంతో మెరుగైన వ్యవస్థను రూపొం దించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నగరంలో అనుసరిస్తున్న డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విధానాలను మరింత సమర్థవంతంగా, సమన్వయంగా రూపొందించాలని, ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని సూచించారు. వాతావరణ కాలుష్యం, ఇతర కారణాలతో నెలలో పడే వర్షం ఒక్క రోజులో, ఒక్క రోజులో పడే వర్షం గంట, అరగంటలో కురవడంతో ఇబ్బందు లు తలెత్తుతున్నాయని, వాటిని ఎలా ఎదుర్కొవాలి, ఎలాంటి విధానాలు, చర్యలు తీసుకోవాలో వివరించారు. ప్రాంతాలవారీ వెదర్ రిపోర్టు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ఎంత వర్షం



పడుతుందో, వరద ముప్పు, వడగళ్లతో పాటు పిడుగు పాట్ల హెచ్చరికలు కూడా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. గ్రేటర్‌హైదరాబాద్ పరిధిలో డివిజన్ల వారీ వెదర్ స్టేషన్ల నుంచి సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్రోడీకరించి వర్షపాత నమోదును, వరద ముప్పును అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రహదారుల్లో కిలోమీటర్ల మేర వర్షపు నీరు ప్రవహించకుండా ఎక్కడికక్కడ వరద నీటి కాలువల్లోకి నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. వరద ముప్పు ప్రాంతాల్లో వరద నీటి కాలువల ప్రవాహ స్థాయిని అంచనా వేసేందుకు బెంగళూరులో అమర్చిన సెన్సార్‌ల ప్రయోజనాలపై సమీక్షలో చర్చించారు. నాలాల్లో చెత్త పేరుకు పోకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ప్రస్తుతం నగరంలో ఉన్న చెరువులన్నిటికీ అలుగులుండేలా, చెరువు నుండి అలుగు ద్వారా ఇంకో చెరువుకు నీరు చేరడం, గొలుసుకట్టు చెరువుల లింకును పునరుద్ధరించి వరద సాఫీగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని సమీక్షలో చర్చించారు.

జనజీవనానికి మూలాధారం బతుకమ్మ



● ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-ముషీరాబాద్

జనజీవనానికి మూలాధారం బతుకమ్మ అని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామన్నారు. బుధవారం తెలంగాణ జన సమితి జీహెచ్ఎంసీ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్‌లో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, జయదీర్ తిరుమలరావు, గద్దర్ కూతురు వెన్నెల గద్దర్ కోదండరాం సతీమణి సుశీల హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ సాహిత్యానికి ప్రతీకగా బతుకమ్మ సంబరాలు నిలిచాయన్నారు. బతుకమ్మతో మనల్ని మనం వ్యక్తీకరించుకునే అవకాశం లభించిందని తెలం గాణ ఉద్యమం బతుకమ్మ సంబరాలతోని మొదలైందన్నారు. మనకే సొంతమైన ప్రత్యేక నృత్యం సాంస్కృతిని మరింత వెలుగులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మకు చేయూతనివ్వాలని మన సాంస్కృతిని ప్రపంచ దేశాలకు పరిచయం అవుతుందన్నారు. తీరొక్క పువ్వులతో ప్రకృతి ని పూజించే పండగ బతకమ్మ ఇటువంటి బతుకమ్మ సంబరాలను గత పాలకులు నిర్లక్ష్యం చేశారని ప్రజా ప్రభుత్వంలో బతకమ్మ సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించి మన సాంస్కృతిని చాటి చెబుతామన్నారు. ప్రతి ఒక్క మహిళకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నరసయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలి'



● తెలంగాణ ధర్మ టీచర్స్ యూనియన్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని తెలంగాణ ధర్మ టీచర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాక లింగమల్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి భూపతిగల్ల సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ విద్యా రంగంలో అనేక సమస్యలు నెలకొన్నాయని, టీచర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సీఎం ఎ.రేవంత్ రెడ్డి 48 గంటల్లో ఒకే ఒక్క సంతకంతో పరిష్కరించవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఉన్నత విద్యార్హతలను పొందేందుకు ఓడీ సౌకర్యాన్ని అందించడానికి జీవో ఎంఎస్ నెం.342ను పునరుద్ధరించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ ఈహెచ్ఎస్ (ఉద్యోగుల ఆరోగ్య పథకం) అందించాలని, 317 జీవో ద్వారా నష్టపోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. 13 జిల్లాల్లో ఆపేసిన స్పౌజ్, మెడికల్, మ్యూచువల్ బదిలీలను వెంటనే జరిపించాలని, అన్ని జిల్లాల్లో డీఈఓలను, నియోజక వర్గాల్లో డై డీఈఓ పోస్టులను, మండలాల్లో ఎంఈఓ పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో నిరసనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శులు ఉపేందర్, రాజు, కోశాధికారి జనార్ధన్, కార్యదర్శులు సాంబయ్య, శంకర్, నాగరాణి, హరికిషన్, రవిచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

'సామాజిక పురోగతికి సోషలిజమే మార్గం'

● గెరిల్లా పోరాట యోధుడు చేగువేరా

● ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గెరిల్లా పోరాట యోధుడు, ధైర్యశాలి, మూర్తీభవించిన మానవత్వం వంటి విలువలు కలిగిన మహనీయుడు చేగువేరా అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. చేగువేరా 57వ వర్థంతిని ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం హిమాయత్ నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో చేగువేరా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ క్యూబాలో జన్మించిన చేగువేరా కేవలం తన దేశానికే కాక అనేక దేశాలలో పర్యటించి పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప యోధుడు అని వారు ఉద్ఘాటించారు. చేగువేరా అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో క్యూబా వైద్యులు పర్యటించి కరోనా బారిన పడిన వారికి వైద్య సేవలను అందించిన మానవతావాదులుగా నిలిచారని, దీనికి కారణం చేగువేరా దార్శనికత అని, క్యూబాలో 80 శాతానికి పైగా ప్రజానీకం వైద్యులేనని వారు తెలిపారు. తాను జీవితాంతం ఏ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాడో అదే అతన్ని ఫ్యాషన్ ఐకాన్‌గా మార్చేసి, ఆయన పేరు మీద వందల కోట్ల వ్యాపారం చేయడం విషాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీమాన్, నేతలు రాజమౌళి, కళ్యాణ్, అనీల్ కుమార్, జగన్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన అంటూ అరెస్ట్ దారుణం..



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం ప్రజా సమస్యల కోసం శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న నాయకులను అరెస్ట్ చేయడం దారుణమని చార్మినార్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ సలాఉద్దీన్ లోది అన్నారు. ఇనుప కంచెలు తొలిగించామని, ధర్నా చౌక్ తెరిచామని ఒక వైపు చెబుతూ, మరోవైపు ప్రజాస్వామ్యయుతంగా, శాంతియుతంగా పాదయాత్ర చేపడితే ఎందుకు అడ్డుకుంటుందన్నారు. పాదయాత్ర చేస్తున్న నాయకులను బుధవారం మిరచౌక్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేయడం చేతకాక పోలీసుల సహాయంతో అక్రమ అరెస్టులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రోజురోజుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం కూని అవుతుందన్నారు. ఇలాంటి నిర్బంధాలు గతంలో ఎన్నడూ చూడలేదని, గ్రామం నుండి మొదలు కొని నగరం వరకు వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను అరెస్ట్ చేయటం జరిగిందన్నారు. వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైఫుద్దీన్ లోది, వహీద్, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని పలు అమ్మవారి మండపాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



ఆర్గనైజర్‌లు నరేష్, శివ, శ్రీహరి పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్లు ఇచ్చినప్పుడే నిజమైన సంబరాలు

● బతుకమ్మ వేడుకలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండీ అబ్బాస్

నవతెలంగాణ-ధూల్ పేట్

డబుల్ బెడ్ రూమ్ బాధితులకు ఇండ్లు ఇచ్చినప్పుడే నిజమైన బతుకమ్మ సంబురాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అన్నారు. జంగంమేట్ డివిజన్ ఎంసీహెచ్ క్వార్టర్స్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలు ఎంతో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు చేసుకుంటున్నామన్నారు. ఆ సంతోషం జంగంమేట్ ఎంసీహెచ్ క్వార్టర్స్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వాసులకు లేకుండా పోయిందన్నారు. ఇక్కడ నివాసముంటున్న 72 కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని నిర్మించి నేటికీ బాధితులకు అందించక పోవడం దారుణమన్నారు. దసరా పండుగ బతుకమ్మ పండుగ ఎలాంటి సంబరాలు లేని పరిస్థితిలో నివాసులు ఉన్నారన్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ రూమ్ ఇండ్లు 16నెలలో కట్టిస్తామని ఆశ కలిగించి కావస్తున్నా ఇప్పటికి



అధికారులు చుట్టూ తిప్పుతున్న పరిస్థితి ఉంద న్నారు. వాటిని అలాట్మెంట్ చేయాల్సిన అధికారులు చేయకుండా ఇప్పటివరకు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికే అధికారులు నిర్లక్ష్యం వల్ల పేద ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి ఉన్న వారికి పట్టా సర్టిఫికేట్ జారి చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు లక్ష్మమ్మ, కిషన్, కృష్ణ, శ్రీను, మహేష్ దుర్గే, కవిత, గాయత్రీ, రాజేష్, మురారి, జంగయ్య, సబితా, పార్వతమ్మ, రేణుక, యాదమ్మ పద్మా సంగీత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగించుకోవాలి

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నవతెలంగాణ-అంబర్‌పేట

అర్హులైన పేదలందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేర్ వెంకటేష్ అన్నారు. గురువారం అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలోని ఎస్ఆర్‌డిజి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కులను, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు ఇ. విజయకుమార్ గౌడ్, పద్మా వెంకట్ రెడ్డి, వై అమృతలతో కలిసి 102 మందికి రూ.1,00116ల చొప్పున రూ.1 కోటి 2 లక్షల 11 వేల చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లకి పెళ్లి చేసిన కుటుంబానికి కళ్యాణ లక్ష్మి ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా స్వంత కుటుంబ సభ్యుడి



లాగా తమ ఇంట్లో ఆడపిల్ల పెండ్లికి అండగా నిలిచినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో అంబర్‌పేట ఎమ్మార్వో వీరాభాయ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ బిక్షపతి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, లింగ రావు, జగత్ సింగ్, అబ్దుల్ నయీం, అజార్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ప్రజాస్వామ్య స్ఫూర్తి కొరవడింది



● తెలంగాణ ప్రజా ఫ్రంట్ వార్షికోత్సవ సభలో వక్తలు

నవతెలంగాణ-ముషీరాబాద్

దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యం స్ఫూర్తి కొరబడిందని అమలవుతున్న పాపిష్టి వ్యవస్థకు తెలంగాణ ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని తెలంగాణ ప్రజాఫంట్ వార్షికోత్సవ సభలో వక్తలు తెలిపారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజాఫంట్ రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం తెలంగాణ ప్రజాఫంట్ 15వ వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో ప్రొ.హరగోపాల్, ప్రొ.గడ్డం లక్ష్మయ్య, ప్రొ. కాసిం హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొ. హరగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిందని ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం స్ఫూర్తి పూర్తిగా కరువైందన్నారు. దీనిని కొనసాగించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న పాపిష్టి వ్యవస్థకు తెలంగాణ ప్రభుత్వం వత్తాసు పలుకుతూ ప్రజా ఆగ్రహంలో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ఈ వైఖరిని మార్చుకొని ప్రజా ప్రభుత్వంగా రూపొందలన్నారు. ప్రొ.గడ్డం లక్ష్మయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రం లేకుండా పోయిందన్నారు. సామాజిక న్యాయం పౌర ప్రజాస్వామ్య హక్కులకు గ్యారెంటీ లేదన్నారు ప్రజాస్వామ్యం లేదని నిర్ధారించారని అందుకే తెలంగాణ ప్రజాఫంట్ మళ్ళీ ప్రజాస్వామ్యం ప్రయాణాన్ని కొనసాగిసుందని తెలిపారు. వీక్షణం సంపాదకులు వేణుగోపాల్ మాట్లాడుతూ. ఎప్పుడైతే సమాన ఆర్థిక విధానాలు మొదలయ్యాయి అప్పటి నుంచి దేశంలో ప్రజల వినాశనం మొదలైందన్నారు. దీనిలో భాగంగానే ఆదివాసి ప్రజల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయని దీనికి పాలకవర్గం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫంట్ కన్వీనర్ నరసింహారెడ్డి, ప్రభాకర్, సత్తయ్య, సంజీవరావు, కో కన్వీనర్ రాంబాబు ,తదితరులు పాల్గొన్నారు.

జీవీఆర్ కరాటే అకాడమీలో వెన్న ముద్దల బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-అంబర్‌పేట

జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి. ఎస్. గోపాల్ రెడ్డి తన కరాటే అకాడమీలో వెన్న ముద్దల బతుకమ్మ వేడుకలను ఆత్మీయంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ డిస్టిక్ వైస్ గవర్నర్ విజయలక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నేత విజిత రెడ్డి, వీణ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పండుగగా పూలతో అంకితమివ్వబడిదని ఇది ప్రత్యేకంగా మహిళలు జరుపుకునే పండుగ, దేవతను స్తుతిస్తూ పూలను పేర్చి పూజలు చేస్తారన్నారు. ఈ పండుగ దసరా ముందు తొమ్మిది రోజుల పాటు జరుగుతుంది. ఈ పండుగ సామూహికతకు, సహకారానికి, ఆడబిడ్డల భద్రతకు, ప్రకృతి ప్రేమకు చిహ్నంగా నిలుస్తుంది. అతిథులు వెన్న ముద్దల బతుకమ్మ పండుగలో ఉత్సాహంగా పాల్గొని,



జివిఆర్ కరాటే అకాడమీ సంప్రదాయ పండుగలను సంబరంగా నిర్వహించడం పట్ల ప్రశంసలు అందజేశారు. విద్యార్థులు, సిబ్బంది పూలతో బతుకమ్మను ఆకర్షణీయంగా పేర్చి, అందమైన ఆరాధనతో వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ బ్లాక్ బెల్ట్స్ అమృత రెడ్డి, గణ సంతోషిణి రెడ్డి, షైనీ, అకాడమీ విద్యా ర్థులు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్ నియోజకవర్గంలోని పలు దుర్గామాత ఆలయాల్లో మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆశీస్సులు అందుకున్న బీఆర్ఎస్ పార్టీ గోషామహల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్‌వి. మహేందర్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

సరస్వతి దేవి అలంకరణలో కనకాల కట్ట మైసమ్మ

నవతెలంగాణ-ముషీరాబాద్

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ట్యాంక్ బండ్ కట్ట కింద వెలిసిన కనకాల కట్ట మైసమ్మ భక్తులకు సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మెన్ గౌతమ్ కుమార్ కార్యనిర్వాహక అధికారి సాంబశివరావు ఈ సందర్భంగా అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అడిషనల్ డైరెక్టర్ (అడ్మిన్)గా కాకుమాను శశిశ్రీ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



తెలంగాణ డైరెక్టరేట్ పబ్లిక్ హెల్త్ అడిషనల్ డైరెక్టర్ (అడ్మిన్)గా కాకు మాను శశిశ్రీ బాధ్యతలు చేపట్టారు. ఆమె 1995లో గ్రూప్-1 అధికారిగా ఏపీపీఎస్సీ ద్వారా నియమితులయ్యారు. ఉస్మానియా మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా 2021 సంవత్సరంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డులో జాయింట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ సెక్రెటరి డాక్టర్ క్రిస్టినా ఆదేశాల మేరకు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పదోన్నతిపై అడిషనల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. వైద్య ఆరోగ్యశాఖలో అపారమైన అనుభవం ఉన్న అధికారి రావడంతో ఇతర అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బుధవారం ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చాపల్ రోడ్డు మల్లారెడ్డి ఆసుపత్రి ఫుట్ పాత్ రోడ్డుపై గుర్తుతెలియని వ్యక్తి పడి ఉన్నాడని సమాచారం తెలుసుకున్న పోలీసు లు అతనిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు అతనికి టీబీ ఉన్నట్లు గుర్తించారు. అతన్ని ఎర్రగడ్డలోని టీబీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతి దేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించామన్నారు. మృతుని సంబంధీకులు అబిడ్స్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు.

ప్రజారోగ్య అడిషనల్ డైరెక్టర్ కాకుమాను శశి శ్రీకి శుభాకాంక్షలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజారోగ్య విభాగంలో అడిషనల్ డైరెక్టర్‌గా కాకుమాను శశి శ్రీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆమెకు పూల బుకే అందించి శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ సుజాత రాథోడ్, సీనియర్ నరసింగ ఆఫీసర్ శిరీష రాణి, నర్సింగ్ ఆఫీసర్ లు సంధ్య, గ్రేస్ వినోలియా తదితరులు



సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ సహకార మజ్దూర్ యూనియన్ (జీహెచ్ఎంసీ), ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఐఎన్‌టీయూసీ సికింద్రాబాద్ జోన్ అధ్యక్షుడు కోడూరి రాజు అన్నారు. అనంతరం మహిళలకు సన్మానం చేశారు. నవతెలంగాణ-బేగంపేట

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

బొంతు కమలమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మాజీ మేయర్, బొంతు రామ్మోహన్ తల్లి బొంతు కమలమ్మ దశదిన కర్మ సందర్భంగా కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబు ఫసియుద్దీన్ బుధవారం వారి నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు.

సంస్కార స్వచ్ఛతతో విధులు నిర్వర్తించాలి



- కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీనివాస్

నవతెలంగాణ-కంటోన్మెంట్

సంస్కార స్వచ్ఛతతో నిర్దిష్ట విలక్షణమైన నాణ్యతతో సిబ్బంది విధులు నిర్వహించాలని భారత ప్రభుత్వ కార్యదర్శి వి.శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతా ప్రచారంలో భాగంగా బుధవారం సికింద్రాబాద్ ప్రధాన తపాలా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయం ప్రాంగణంలో మొక్కను నాటా రు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్ట ర్ జనరల్ విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న పనులను తగ్గించాలని, పోస్టల్ నెట్వర్క్ అంతటా స్వచ్ఛతను సంస్థాగతీకరించడం గురించి పలు విషయాలతో ఉద్బోధించారు. అలాగే ఈ టెక్నాలజీ యుగంలో కొత్త సాంకేతికను వినియోగిం చుకుని ప్రజలకు డిజిటల్ సేవలను అందించడంలో తపాల శాఖ ముందుందని శ్రీనివాస్ ప్రశంసించారు. పోస్ట్ మెన్ మొబైల్ అప్లికేషన్,తపాల డిజిటల్ చెల్లింపులపై కూడా ఆయన ప్రశంసలు గుప్పించారు. ఈ కార్యక్ర మంలో పి.ఎం.జి. జనరల్ సుమితా అయోధ్య, డి.పి.ఎస్.బి.ఆరుముగం, సికింద్రాబాద్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ ఏ.సుబ్రహ్మణ్యం, సీనియర్ పోస్టుమాస్టర్ శ్రీమతి జి.నర్మద తదితర అధికారులతో పాటు హెచ్.వో సిబ్బంది పాల్గొన్నారు.



నేడ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు..

నవతెలంగాణ-సిటీబ్యూరో

సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా గురువారం నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో అమరవీరుల స్మారక స్థూపం నుంచి అప్పర్ ట్యాంక్ బండ్‌లోని బతుకమ్మ ఘాట్(రోటరీ చిల్డ్రన్స్ పార్క్) వరకూ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11గంటల వరకూ ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు. ఈ ప్రాంతాల గుండా వెళ్లే ప్రయాణికులు ఇతర మార్గాలల్లో వెళ్లాలని కోరారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలి

లేకుంటే దసరా తరువాత కళాశాలల నిరవధిక బంద్



- టోకెన్స్ ఇచ్చి నిధుల విడుదలకు జాప్యం ఏంటి ?
- తెలంగాణ ప్రయివేటు డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ నాయకులు
- ఓయూ రిజిస్ట్రార్ , కంట్రోలర్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుండి చెలించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుంటే దసరా సెలవుల అనంతరం డిగ్రీ అండ్ పీజీ కళాశాలాలు రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా బంద్ చేయనున్నట్లు తెలంగాణ ప్రయివేటు డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. బుధవారం రాత్రి సంఘం నేతలు, వివిధ కళాశాలల ప్రతినిధులు ఉస్మాని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పప్పుల. లక్ష్మీనారాయణ , కంట్రోలర్ ప్రొఫెసర్ రాములుకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. డిగ్రీ పీజీ కళాశాలల ప్రభుత్వ అందజేసే ఫీజు రియింబర్స్మెంట్ పై ఆధారపడి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నాయని తెలిపారు. ఇందుకుగాను బోధనకై ఖర్చులన్నీ యజమానులు భరిస్తున్నాయని అన్నారు. గడిచిన మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం వేతనాలు విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు టోకెన్స్ జారీ చేసి నెలలు గడుస్తున్నా నిధులు విడుదల చేయక పోవడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర అధ్యక్షుడు బి.సూర్య నారాయణ రెడ్డి, ఓయూ సెక్రటరీ ఈరబోయిన నర్సింహమ్మ యాదవ్‌లు అన్నారు. ప్రయివేటు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు ప్రభు త్వం చెల్లించాల్సిన రియంబర్స్మెంట్ విడుదల కాకపోవ డంతో తాము తమ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు వేతనాలు ఇవ్వలేక, భవనాలకు అద్దె చెల్లించలేక , కరెంటు బిల్లు చెల్లించలేక యూనివర్సిటీ రుసుములు బిల్లింగ్ టాక్స్ లు చెల్లించడానికి ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేస్తే ఇబ్బందులు ఉండవన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వస్తుందని చూసినా రాకపోవడంతో గత్యంతరం లేక రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా దసరా సెలవుల అనంతరం ప్రయివేటు డిగ్రీ అండ్ పీజీ కళాశాలాలు బంద్ చేయడానికి అసోసియేషన్ నిర్ణయం తీసుకున్నట్లు వారు చెప్పారు. ప్రభుత్వం అప్పటికీ స్పందించకుంటే పరీక్షలు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తామన్నారు. ఈ విషయాన్ని ఓయూ అధికారులు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికా రులకు, సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అసోసియేషన్‌రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరమే శ్వర్ , గుర్రం. నాగయ్య , సతీష్, పరమేష్ , సురేష్ గౌడ్, సత్యనారాయణ, సుభాష్ గౌడ్ ,భాస్కర్ రావు, పాల్గొన్నారు.

మాదిగల నిరసన సంతకాల సేకరణ



నవతెలంగాణ-ఓయూ

విద్యా ఉద్యోగ రంగాల్లో తక్షణమే సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్‌టీఎస్‌ఏ) మొదటి వార్షికోత్సవ కార్యక్రమంగా కాన్షీరామ్ 18వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్ ఆధ్వర్యంలో బుధవారం మాదిగల నిరసన సంతకాల కార్యక్రమం నిర్వహించారు. గౌరవ అతిథిగా రిటైర్డ్ ప్రొ. ముత్తయ్య , ముఖ్య అతిథిగా ప్రొ.చింతకింది కాసిం, ప్రొ. ఇందిరా హాజరయ్యారు. ప్రొఫెసర్ కాసిం సంతకం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి కమిటీలతో కాలయాపన చేయకుండా ఇచ్చిన మాట ప్రకారం ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ వర్గీకరణను అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. రిటైర్డ్ ప్రొ.ముత్తయ్య మాట్లాడుతూ. రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందించడంలో కాన్షిరాం కృషి ఎంతో గొప్పదని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మాట్లాడుతూ తన పరిశోధన మొత్తం కూడా రిజర్వేషన్ల మీద చేశానని, రామ చంద్ర రాజు, ఉషా మెహ్రా కమిషన్లకు తన పరిశోధనలు రిపోర్టర్ రూపంలో అందించానని తెలిపారు. ప్రస్తుత సుప్రీంకోర్టు తీర్పు అత్యుత్తమ తీర్పుగా ఉందని దీనిని వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఎస్‌టీఎస్‌ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు తాళ్ల అజయ్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ప్రకటనను అనుసరిస్తూ ఎస్సీ వర్గీకరణకు విద్య,ఉద్యోగాల భర్తీలో తక్షణమే అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ మనోహర్ డాక్టర్ వెంకటరత్నం మరియు విద్యార్థి సంఘాల నాయకులు కంచర్ల బద్రి(టీవీయూవీ), ఎస్ నాగేశ్వరరావు (పీడీఎస్‌యూ)ఎల్ నాగరాజు(ఎంఎస్ఎఫ్ టీజీ) నెల్లిసత్య(ఏఐఎస్ఎఫ్) హరినాథ్, మాతంగి ఓదెలు (ఎమ్మార్పీఎస్) నాగరాజు (ఎంఎస్ఎఫ్), సుమంత్ (పీడీఎస్‌యూ) ఎన్ఎం. శ్రీకాంత్ యాదవ్ (టీఎస్ఏ) బోరెల్లి సురేష్(బీఎస్ఎఫ్) తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక 'బతుకమ్మ'

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయ సముదాయంలో బతుకమ్మ పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలు ముందుగా బతుకమ్మలకు పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తీరొక్క పూలతో పేర్చిన భారీ బతుకమ్మల చుట్టూ మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి మేయర్, డిప్యూటీ మేయర్ బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... బతుకమ్మ పండగ తెలంగాణ ప్రజల ఆత్మను ప్రతిబింబించే ఒక ప్రత్యేకమైన ఉత్సవమని, ఈ పండుగను మహిళలు ఎంతో ఇష్టంతో సంతోషంగా జరుపుకుంటారని, ఈ పండుగ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని సూచిస్తుందని అన్నారు. మన సాంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు అందించేలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేయర్ మహిళలందరికీ బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు.



ఎస్‌బీ పనితీరు ప్రశంసనీయం



- మరింత సమర్థవంతంగా పనిచేయాలి
- రాచకొండ సీపీ సుధీర్ బాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ స్పెషల్ బ్రాంచ్ విభాగం అద్భుతంగా పని చేస్తోందని, వివిధ విభాగాల సిబ్బందికి అవసరమైన తోడ్పాటు అందిస్తూ నేరశాతం తగ్గించేందుకు కృషి చేస్తోందని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. నేరేడ్‌మెట్‌లోని సీపీ కార్యాలయంలో రాచకొండ స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి విధి నిర్వహణ సులభతరమయ్యేలా టాబ్లెట్లు, డెస్క్ టాప్ కంప్యూటర్ల వంటి సాంకేతిక పరికరాలను సీపీ అందజేశారు.

అలాగే రాచకొండ స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బందితో సీపీ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. పాస్ పోర్ట్ వెరిఫికేషన్, జాబ్ వెరిఫికేషన్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్స్ వంటి అనుమతుల జారీలో రాచకొండ స్పెషల్ బ్రాంచ్ సమర్థవంతంగా పని చేస్తోందని ప్రశంసించారు. మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు వారికి విధి నిర్వహణ మరింత సులభతరం అయ్యేందుకు అవసరమైన సాంకేతిక తోడ్పాటు అందించే ఉద్దేశంతో సిబ్బందికి ట్యాబ్లెట్లు, లాప్ టాప్‌లు, ప్రింటర్లు, స్కానర్లు, హార్డ్ డిస్కుల వంటి అత్యాధునిక సాంకేతిక పరికరాలను అందజేస్తున్నామని తెలిపారు. మరింత సమర్థవంతంగా పనిచేయాలని కమిషనర్ సూచించారు. డీసీపీ కరుణాకర్, ఏసీపి శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు అశోక్, మన్మోహన్, స్వామి, వెంకటేశ్వర్లు, మహేందర్ రెడ్డితోపాటు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

బహుజన రాజ్య స్థాపనే కాన్షీరామ్‌కు ఇచ్చే నివాళి



- ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మనోహర్

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనారిటీల బహుజన రాజ్యం స్థాపించడం ద్వారానే మాన్యశ్రీ కాన్సిరాంకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మనోహర్ అన్నారు. బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరామ్ 18వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీఎస్ఎఫ్ వ్యవస్థాపక సభ్యులు,ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ మనోహర్, డాక్టర్ రత్నం మాట్లాడుతూ కేవలం బహుజన రాజ్యం ద్వారా మాత్రమే ఈ వర్గాలు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉందని తెలిపారు. అన్ని పార్టీల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనార్టీ నాయకులు మన బహుజన రాజ్యం కోసం మరో ఉద్యమం చేయవలసి ఉంటుందని, బహుజన రాజ్యం ద్వారానే రాష్ట్రంలోని సబ్బండ కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ వెంకటరత్నం మాట్లాడుతూకాన్షిరాం ఉద్యమ కొనసాగింపు కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కుల సంఘ నాయకులు ముందుకు వచ్చి నాయకత్వ బాధ్యతలు నిర్వహించి కాన్సిరాం కలలుగన్న బహుజన రాజ్య సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. బోరెల్లి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూటికి 90 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు రాజకీయ, ప్రభుత్వ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉండాలని అన్నారు. నవంబర్‌లో బీఎస్ఎఫ్ 5వ మహాసభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ ఓయూ ఇన్‌చార్జి కల్వకుర్తి శ్రీశైలం, బీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆరెకంటి శ్రీకాంత్, దేవరకొండ నరేష్,మాదిగ జేఏసీ ఓయూ అధ్యక్షులు జోగు గణేష్, సోంపంగి అఖిల్,బిఎస్ఎఫ్ నాయకులు తోలు రాము, కోవిక్, శివ, రాజు, ప్రవీణ్ మోహన్ , పాల్గొన్నారు.

యూనివర్సిటీల ఉద్యోగులకు హెల్త్ కార్డులివ్వాలి

- టీఏయూటీఏ నాయకులు



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీల ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను తెలంగాణ అల్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్, రాష్ట్ర విశ్వ విద్యాలయాల నాన్ టీచింగ్ అసోసియేషన్, ఓయూ టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగ సంఘాలు కోరాయి. ఈ మేరకు మంత్రిని ఆయన చాంబర్ లో బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ యూనివర్సిటీస్‌కు హెల్త్ కార్డు ఇచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.మంత్రిని కలిసిన వారిలో టౌటా అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం మల్లేశం, ఉపాధ్యక్షులు డా. చలమల వెంకటేశ్వర్లు , ప్రొఫెసర్ సరస్వతమ్మ, ప్రొఫెసర్ మంగు, రాష్ట్ర వైశ్య విశ్వ విద్యాలయాల నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బి.జ్ఞానేశ్వర్, నాగరాజు రావు , అశోక్ కుమార్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

'ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేయండి'

నవతెలంగాణ-కంటోన్మెంట్



ఒకటో వార్డు పెన్షన్ లైన్ జామియా మసీద్, ఫైజాన్ హై స్కూల్ కోసం ప్రత్యామ్నాయ రహదారిని ఏర్పాటు చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను స్థానిక ముస్లింలు సీనియర్ సిటిజన్‌లు కోరారు. బుధవారం ఎమ్మెల్యేను ముస్లిం మత పెద్దలు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం స్థానికులు మాట్లాడుతూ మిలిటరీ వారు రహదారి నుంచి వెళ్ళనీయకుండా తమకు ఇబ్బంది కలిగిస్తున్నారని, ఆ దారి నుండి వెళ్ళనీయకుండా ఆంక్షలు విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పాఠశాలకు వెళ్లాలన్నా, మజీదులకు వెళ్లాలన్నా ప్రయాస పడాల్సి వస్తున్నదని చెప్పారు. స్థానికుల వినతి మేరకు ఎమ్మెల్యే ఆ ప్రాంతానికి సందర్శించారు. పరిస్థితిని పరిశీలించారు. సానుకూలంగా స్పందించి సబ్ ఏరియా కమాండర్ బ్రిగెడర్ తో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు రెహమాన్ షరీఫ్, అతఉల్లా షరీఫ్, కాంగ్రెస్ నాయకులు జంపన్న ప్రతాప్, అష్రఫ్, బలవంత రెడ్డి, సిరాజ్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు మాదిగల కృతజ్ఞతలు

- ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ

నవతెలంగాణ-ఓయూ



ఎస్సీ వర్గీకరణపై వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటుకు ఆదేశాలిచ్చి 60 రోజుల్లో కచ్చితంగా కమిషన్ రిపోర్ట్ ఇవ్వాలని, ఇచ్చిన తర్వాతే రాష్ట్రంలో నూతన ఉద్యోగ ప్రకటనలు విడుదల చేయాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డికి మాదిగ జాతి పక్షాన ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నట్టు ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ తెలిపారు. ఓయూలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతం కావడంలో ముఖ్యపాత్ర వహిస్తున్నటువంటి మంత్రి దామోదర్ రాజనర్సింహకు, సబ్ కమిటీ చైర్మెన్, సభ్యులు,కాంగ్రెస్ పార్టీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు మాదిగ ఎమ్మెల్యేలు అందరికీ ధన్యవాదాలు తెలి పారు. మాదిగల పక్షపాతిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతి యావత్తు అండగా నిలవాల్సిన సందర్భం ఇది అని అన్నారు.



బతుకమ్మ సంబరాల్లో కేంద్రమంత్రి సతీమణి

నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్మండి బీదల బస్తీ నందు బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ, దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి గంగాపురం కావ్య కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని సనాతన ధర్మాన్ని కాపాడాలని ప్రజలందరికి ఐక్యమత్యతతో మెలగాలని కావ్య కిషన్ రెడ్డి సూచించారు. ఆ దుర్గామాత మీకు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్, బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, నాగేశ్వర్ రెడ్డి, రవి ప్రసాద్, ఆకారం రమేష్,ప్రభు గుప్తా, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, అనిత, అనుష , శ్యామసుందర్, మేకల కీర్తి హర్ష కిరణ్, శారదా మల్లేష్, శోభ రాణి, స్వర్ణం భాగ్యమ, నాగరాణి, భానుమతి రామ్,సత్యవతి, భాస్కర్ గిరి, అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, శ్రీధర్, రాము వర్మ వెంకటేష్ గౌడ్,పోచయ్య, పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు భారీగా పాల్గొన్నారు.



ప్రభుత్వానికి గురుకుల కాంట్రాక్టర్స్ కృతజ్ఞతలు

నవతెలంగాణ - బంజారా హిల్స్

రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలకు గురుకుల కాంట్రాక్టర్స్ కృతజ్ఞతలు తెలిపారు. సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు నర్సింగరావు బొల్లెపల్లి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నల్ల, ఎనికెపల్లి ఆనంద్‌లు మాట్లాడుతూ...పది నెలలుగా పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లు విడుదల చేసినందుకుగాను హర్షం వ్యక్తం చేశారు. మొత్తం రాష్ట్రంలోని 1000కి పైగా గురుకులాలలో రూ. 1300 కోట్ల విడుదల చేసి పదివేలకు పైగా కాంట్రాక్టర్స్‌తో పాటు 40 నుండి 50 వేల మంది కుటుంబాలకు దసరా, దీపావళి పండుగ బహుమతిగా ఇచ్చినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి అలుగు వర్షినికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ జోన్ ఆఫీసర్లు అందరి కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబెర్స్ అశోక్, దుర్గ ప్రసాద్, హైమద్, అజీమ్, రమేష్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు కాలనీల్లో ఏర్పాటు చేసిన దుర్గా దేవి విగ్రహాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
గురువారం | అక్టోబర్ 10, 2024 | www.navatelangana.com

'బతుకమ్మ'కు నీటి సదుపాయం కల్పించాలని వినతి



నవతెలంగాణ-ఉప్పల్

సద్దుల బతుకమ్మ పండుగకు బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి బ్యాంకు కాలనీలోని పార్కులోని సంపులో నీటి సదుపాయం కల్పించాలని, లైట్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ కల్యాణపురి వెస్ట్ కల్చరర్ అసోసియేషన్ అధ్యక్షులు శివకుమార్, సామల నాగరాజు ఆధ్వర్యంలో ఉప్పల్ ఉప కమిషనర్ ఆంజనేయులుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. కమిషనర్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ల శ్రీనివాస్, గోపు ఆనంద్, పేరం శివ, పాండు, కార్తీక్, రాజు పాల్గొన్నారు.

పట్నం మహేందర్‌రెడ్డిని కలిసిన పావనీ మణిపాల్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ చీఫ్ విప్‌గా బాధ్యతలు చేపట్టిన పట్నం మహేందర్‌రెడ్డిని మాజీ కార్పొరేటర్ పావనీ మణిపాల్‌రెడ్డి బుధవారం జూబ్లీహిల్స్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, గడ్డం రవి, నాగేశ్వర్‌రెడ్డి, కుందనపల్లి నరసింహ, ప్రకాశ్, రాజేష్, నింగు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి



- ఏఎస్సై అమరేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

బాల్య వివాహాలను అరికట్టాలని ఏఎస్సై అమరేందర్ రెడ్డి, జి.వెంకట్‌రెడ్డిలు అన్నారు. బుధవారం ఉప్పల్ కూరగాయల మార్కెట్‌లో ఎన్జీవో అశ్రీత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2006 నుండి బాల్యవివాహాల నిరోధక చట్టం పటిష్టంగా అమలవుతుందన్నారు. బాల్య వివాహాలు చేస్తే అమ్మాయిలు అనారోగ్యానికి గురై మరణిస్తున్నారని చెప్పారు. చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల రక్తహీనత, పుట్టబోయే పిల్లల పెరుగుదల సక్రమంగా ఉండదని తెలిపారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే రూ.1లక్ష జరిమానా, రెండేండ్లు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని చెప్పారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. అమ్మాయిలకు 21 ఏండ్లు, అబ్బాయిలకు 25 ఏండ్లు నిండిన తర్వాతనే వివాహం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అశ్రిత ఎన్జీవో కమ్యూనిటీ సోషల్ వర్కర్ ఎన్. పద్మ, కే.హేమలత, ఉప్పల్ మార్కెట్ కిరాణం షాప్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సీపీఐ(ఎం) నాయకురాలు కే. ఊర్మిళ, బాలమణి, వెంకటేష్, సురేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ ప్రత్యేకమైనది



- సాయి సుధీర్ కళాశాలల చైర్ పర్సన్ ఉషారాణి
- విద్యా సంస్థల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగ ప్రత్యేకమైనదని సాయి సుధీర్ కళాశాలల చైర్ పర్సన్ ఆర్. ఉషారాణి అన్నారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే బతుకమ్మ పండుగ వేడుకలు సాయి సుధీర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం డిగ్రీ, పీజీ కళాశాలల ప్రాంగణంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాయి సుధీర్ కళాశాలల చైర్ పర్సన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆడపడుచులు ఆటపాటలతో జరుపుకునే పండుగ బతుకమ్మ అని చెప్పారు. కళాశాల సిబ్బంది ఈ వేడుకల్లో పాలుపంచుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారని తెలిపారు. విద్యార్థులు తమ కళా ప్రతిభను చాటుతూ బతుకమ్మలను పేర్చి సాంప్రదాయ వస్త్రధారణతో కళాశాలకు కొత్త అందాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా. మీరానాయుడు, డా. పద్మ, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కరీంగూడలో ఘనంగా చండీ హెూమం



నవతెలంగాణ-కీసర

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని కరీంగూడ గ్రామంలోని ఆలయాల వద్ద బుధవారం వేదపండితులు గణపురం రాం ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో చండీ హెూమం నిర్వహించారు. ఈ హెూమంలో దేవస్థాన ఆలయ చైర్మెన్ దంపతులు దేశం రాజు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ చైర్మెన్ మాట్లాడుతూ.. కరీంగూడ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని హెూమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులున్నారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్ కార్మికులకు పురపాలక సంఘం కార్యాలయంలో దుస్తులు, సబ్బులు, నూనెలు, టవాల్స్‌ను మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏడాది దుస్తులు, సబ్బులు, నూనెలు, టవాల్స్ అందజేస్తున్నామని చెప్పారు. కార్మికులు విధులతో పాటు ఆరోగ్యపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ ఏ.నాగమణి, కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్ , సుర్వి శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు షఫీ, మేనేజర్ కే. చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కుషాయిగూడలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావు నగర్ లయన్స్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కుషాయిగూడలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ కాంపును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. పేదలకు ఉచితంగా కాటరాక్ట్ ఆపరేషన్ చేయించాలని సూచించారు. కాంపులో కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డాక్టర్ అనిల్ కండ్ల పరీక్షలు, దమ్మాయిగూడ పద్మ డెంటల్ క్లినిక్ డాక్టర్.దినేష్ దంతాల పరీక్షలు, సియాన్ కాన్సర్ క్లినిక్ డాక్టర్లు స్త్రీలకు కాన్సర్ స్క్రీనింగ్, నాగార్జున నగర్ సన్‌సీడ్ హాస్పిటల్ డాక్టర్ అన్వేష్ జనరల్ పరీక్షలు, బీపీ షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ క్యాంపులో 121 మంది పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాంలో క్లబ్ సెక్రటరీ చనమోలు వరప్రసాద్, కంతేటి విజయకుమార్, సునీల్‌తో పాటు శ్రీబాల వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు నిఖిల్, బబ్లి, సన్నీ, చంటి పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తాం

- ఇంటి పన్నులు తగ్గించి పేదలపై భారం లేకుండా చూస్తాం
- పార్కు స్థలాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు జీయో ట్యాగింగ్
- రూ. 30 కోట్లతో అభివృద్ధి పనులకు తీర్మానం
- పీర్జాదిగూడ కౌన్సిల్ సమావేశంలో మేయర్ అమర్ సింగ్



నవతెలంగాణ-బోడుప్పల్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసి చేస్తున్నామని పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ అన్నారు. బుధవారం మేయర్ అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు తీర్మానాలు చేశారు.

అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు..

పీర్జాదిగూడ కార్పొరేషన్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేలా కార్పొరేషన్ అజెండా ఉంటుందని దానికి రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ స్ఫూర్తి అని మేయర్ అన్నారు. అందుకే ఆ మహనీయుడి విగ్రహాన్ని కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా కౌన్సిల్‌లో తీర్మానం చేశామని, ఇప్పటికే స్థల పరిశీలనకు కొన్ని చోట్ల ప్రతిపాదనలు వచ్చాయన్నారు. కౌన్సిల్‌లో అందరి అభిప్రాయాలను తీసుకొని అందరికీ ఆమోదయోగ్యమైన స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు.

ఇంటి పన్నులు తగ్గించేలా..

కార్పొరేషన్ పరిధిలో గత పాలనలో చేసిన తప్పిదాల వలన సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ముఖ్యంగా ఇంటి పన్నులను ఇబ్బడి ముబ్బడి గా పెంచడంతో తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని తెలి పారు. దానిని పరిగణలోకి తీసుకున్న కౌన్సిల్ కార్పొరేషన్ ఏర్పాటు కంటే ముందు ఉన్న సాధారణ ఇండ్లకు పెంచిన పన్నులను తగ్గించేందుకు తీర్మానం చేశామన్నారు.

పార్కులు, ప్రభుత్వ స్థలాల రక్షణకు కృషి..

కార్పొరేషన్ పరిధిలోని పార్క్ స్థలాలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు జీయో ట్యాగింగ్ చేశామని, ఇప్పటికే ఆ పని 80 శాతం పూర్తయ్యిందన్నారు. ఇలా చేయడం ద్వారా కార్పొరేషన్‌లో ఉన్న ప్రభుత్వ స్థలాలను పూర్తి స్థాయిలో పరిరక్షించి ప్రజా వినియోగంలోకి తీసుకువచ్చే వీలుంటుందని అన్నారు.

అభివృద్ధి సంక్షేమం మా ప్రధాన కర్తవ్యం

కార్పొరేషన్ పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసేలా తమ కౌన్సిల్ ప్రణాళికలు రూపొందించిందన్నారు. అందులో భాగంగానే కౌన్సిల్‌లో డివిజన్ అవసరాలను బట్టి అన్ని డివిజన్లకు కలిపి రూ.30 కోట్ల నిధులు కేటాయించామని చెప్పారు. ఇందులో సీసీ రోడ్డు నిర్మాణాలు, భూ గర్భ డ్రయినేజీ, ముంపు ప్రాంత సమస్యకు పరిష్కారం చూపేలా పనులు ఉంటాయన్నారు. పార్కుల సంరక్షణ, నిర్వహణ ఇప్పటి నుండి ప్రయివేట్ వ్యక్తులకు కాకుండా కార్పొరేషన్ అధ్వర్యంలోనే నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

చిల్కానగర్‌లో రూ.5 కోట్లతో హరిహర క్షేత్రం నిర్మాణం

- మారనున్న చిల్కానగర్ రూపురేఖలు
- శివాలయం నిర్మాణంలో ప్రజలు భాగ్యస్వాములు కావాలి
- ఆలయ పునర్నిర్మాణంలో దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి
- ఆలయ కమిటీ నాయకుల పిలుపు



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లో ఎన్నో ఏండ్లుగా అసంపూర్తి ~ ఉన్న శివాలయం హరిహర క్షేత్రంగా పునర్:నిర్మాణం కాబోతుంది. హరిహర క్షేత్రం నిర్మాణంతో చిల్కానగర్ డివిజన్ రూపు రేఖలు మారుతాయని, ప్రజల దశ తిరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ అన్నారు. బుధవారం ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బూర్గుల రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గోనే శ్రీకాంత్, కోశాధికారి అమృత రావు, అసిస్టెంట్ కోశాధికారి అడపే అంజయ్య, సైట్ మేనేజర్ చంద్రయ్య, సభ్యులు బాలచందర్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణం కోసం 1000 గజాలలో సుమారు రూ.5కోట్లతో ప్రముఖ ఆర్కిటెక్చర్ సంజయ్ రూపొందించిన అధునాతన డిజైన్‌తో ఆలయ నిర్మాణం కాబోతుందని తెలిపారు. శివాలయం పునర్:నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. పనులను వేగవంతం చేసి అతి తక్కువ కాలంలోనే ఆలయ నిర్మాణం పూర్తయ్యేలా దాతలు, భక్తులు ఆలయ అభివృద్ధికి నిధులను విరాళాలను అందజేయాలని కోరారు. ఆలయ ప్రాంతంలో అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. విజయదశమి రోజున మూలవిరాట్ గర్భగుడి శంకుస్థాపన, చిలుకేశ్వర దేవాలయ మూల విరాట్ గర్భగుడి ఉప ఆలయ నిర్మాణ శంకుస్థాపన జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరవుతారని తెలిపారు.

హరి హర క్షేత్రం నిర్మాణంతో చిల్కానగర్ రూపు రేఖలు మారుతాయి

-దాసరి కృష్ణ (ఆలయ కమిటీ అధ్యక్షులు)

చిల్కానగర్‌లో అధునాతన డిజైన్‌తో హరిహర క్షేత్రం నిర్మాణం కాబోతుందని, ఈ ఆలయ నిర్మాణంతో చిల్కానగర్ రూప్ రేఖలు మారుతాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి కృష్ణ అన్నారు. ఆలయ నిర్మాణం కోసం దాతలు, స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో మహేంద్ర హిల్స్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ఘట్కేసర్

ఈనెల 7, 8 తేదీలలో హనుమకొండలోని జవహర్‌లాల్ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహేంద్రా హిల్స్ డిగ్రీ కళాశాల క్రీడా అకాడమీ బాలికలు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. రాష్ట్ర స్థాయిలో 9 పతకాలను సాధించినట్టు ప్రిన్సిపాల్ స్నేహలత ఒక ప్రకటనలో తెలిపారు ఎస్. బుచ్చమ్మ అండర్-20 షాట్‌పుట్ విభాగంలో స్వర్ణ పతకం, డిస్కస్‌త్రోలో రజత పతకం, టాబు 800 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం, 1500 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, పి.ఉషారాణి 500 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం, 3000 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, ఉషారాణి 800 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, పి.అనూష హైజంలో కాంస్య పతకం, సాత్వికాంజలి 400 మీటర్ల హర్డిల్స్‌లో కాంస్య పతకం సాధించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ స్నేహలత, రామ లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం, అథ్లెటిక్స్ కోచ్ భిక్షపతి విద్యార్థులను అభినందించారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చెగువేరా వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ కమలానగర్ పార్టీ ఆఫీసులో అంతర్జాతీయ విప్లవ యోధుడు చేగువేరా 57వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆఫీస్ కార్యదర్శి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎన్. శ్రీనివాస్ చేగువేరా చిత్రపటానికి పూలమాలవేసి నివాళలర్పించారు. అనంతరం ప్రముఖ రచయిత పి.బి చారి మాట్లాడుతూ.. చెగువేరా అంటేనే ఒక విప్లవ పదం అని అన్నారు. క్యూబా విప్లవంలో ఫెడరల్ క్యాస్ట్రోతో కలిసి క్యూబా విప్లవాన్ని జయప్రదం చేసి అక్కడ మంత్రివర్గంలో పనిచేసినప్పటికీ నిత్యం ప్రజలలో మమేకమై జీవించారని చెప్పారు. చేగువేరా డాక్టర్ కావడమే కాకుండా విప్లవ రథసారధిగా నిలిచారని చెప్పారు. క్యూబా విప్లవం జయప్రదం తర్వాత మొత్తం లాటిన్ అమెరికా దేశాలలో సామ్రాజ్యవాదుల పీడనలకు గురై ప్రజలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న తరుణంలో ఆ దేశాలను విముక్తి చేసేందుకు విప్లవ పంథాను ఎంచుకొని సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు. ఆయనను 1967 బొలివియాలో సామ్రాజ్యవాదం మూకలు హత మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే యువకులకందరికీ ఐకాన్‌గా మిగిలిపోయారని తెలిపారు. చేగువేరా అంటేనే విప్లవం అని ప్రపంచమంతా కీర్తించిందన్నారు. ప్రముఖ విద్యావేత్త పి జయ ప్రకాష్ మాట్లాడుతూ.. చేగువేరా అంటేనే విప్లవం అనే నానుడి సాధారణమైపోయిందన్నారు. చివరకు సామ్రాజ్యవాదులు సైతం చేగువేరాను వ్యాపారాలకు సైతం వినియోగించుకునేటువంటి దశకు చేర్చారని అయినా చేగువేరా అంటే విప్లయోధులకు మార్గదర్శి అని చెప్పారు. అనంతరం చేగువేరా చిత్రపటానికి సభికులందరూ పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, పి బి చారి, జయప్రకాష్, కేకే ఉన్నికృష్ణన్, గౌసియా, శోభ తదితరులు పాల్గొన్నారు.

'చే' స్ఫూర్తితో హక్కులకోసం ఉద్యమించాలి

-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రపంచ విప్లవ కారుడు చేగువేరా స్ఫూర్తితో విద్యార్థులు, యువత ముందుకు సాగాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. బుధవారం చేగువేరా 57వ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ డిపో వద్ద గల సంఘం కార్యాలయంలో చేగువేరా చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేగువేరా నేటి తరం యువకులకు, విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిచ్చే విప్లవ కారుడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ నాగజ్యోతి ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్న, ఎండీ అన్వర్ జిల్లా నాయకులు అరవింద్, సాయి, నర్సింహా, అవినాష్, శృతి, తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని బతుకమ్మ సంపు పనులను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రతి కాలనీకి, బస్తీ వాసులకి బతుకమ్మ నిమజ్జనానికి కావాల్సిన ప్లాస్టిక్ కవర్లను, జేసీబీతో గుంతలు ఏర్పాట్లు, సంపుల వద్ద బతుకమ్మ ఆడే ప్రాంగణంలో సోడియం పేపర్ లైట్ల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్ని కాలనీల, బస్తీ అసోసియేషన్ కార్యవర్గానికి ప్లాస్టిక్ కవర్లు కార్పొరేటర్ కార్యాలయంలో పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొకొండ జగన్, శ్యామ్, బాలు, బంటి, పలు కాలనీల, బస్తీల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమం కోసం చేప పిల్లల పంపిణీ

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి
- శామీర్‌పేట పెద్ద చెరువులో చేప పిల్లల వితరణ



నవతెలంగాణ-శామీర్‌పేట

మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. బుధవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్‌లతో కలిసి శామీర్ పేట పెద్ద చెరువులో విత్తన చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..82 నుంచి 100ఎంఎం సైజు ఉన్న 3.60 లక్షల విత్తన చేప పిల్లలు చెరువులో వదిలామని తెలిపారు. వీటిని వంద శాతం రాయితీపై ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘాల చైర్మెన్ మన్నే రాజు, వైస్ చైర్మెన్ మోహన కృష్ణ, మత్స్య శాఖ జిల్లా అధికారి పూర్ణిమ, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, శామీర్‌పేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సరసం మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మహేందర్ యాదవ్, యూత్ అధ్యక్షుడు నర్సింహ రెడ్డి, మత్స్యకారులు పాల్గొన్నారు.

శ్రీమల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ ట్రస్ట్ బోర్డు చైర్మెన్‌గా జెన్ని రఘు



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ వెలుగు గుట్ట ఆలయ ట్రస్ట్ బోర్డు నూతన చైర్మెన్‌గా జెన్ని రఘు నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా పైట మురళీకృష్ణ, సోమ బాలమణి, మడద రమేష్ బాబు, గన్నారం విజయకుమార్, రొడ్ల శ్రీకాంత్ రెడ్డి, సోము జంగయ్య, కొండూరి రమేష్ శర్మ, దుర్గ మాత పూజారి ట్రస్ట్ బోర్డ్ మెంబర్లుగా నియమితులయ్యారు. వీరందరూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, టెంపుల్ ఈవో రమాదేవి, కార్యనిర్వాహణాధికారిసమక్షంలో పదవీ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

సవాళ్లను అధిగమిస్తూ వ్యాపారంలో రాణించాలి



నవతెలంగాణ - జవహర్ నగర్

పోటీ ప్రపంచంలో సవాళ్లను అధిగమిస్తూ వ్యాపారంలో రాణించాలని జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, 28వ డివిజన్ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ ప్రధాన రహదారిలో కేసీఆర్ కూరగాయల మార్కెట్ ఎదురురుగా లక్ష్మి వెంకటేశ్వర స్టీల్ ట్రేడర్స్ నిర్వాహకులు బూడిద వెంకటేష్ ఏర్పాటు చేసిన షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వ్యాపార రంగాలను ఎంచుకుని ఆర్థికంగా బలపడాలన్నారు. పనిని ప్రేమిస్తే ఫలితం వస్తుంద న్నారు. వ్యాపారంలో రాణిస్తూ పది మందికి ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కస్టమర్లతో మంచి సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో కుందారం పోచయ్య, బండకిల్లి ప్రసాద్ గౌడ్, నంగునూరి అశోక్ గుప్తా, అరకల అనిల్, బోయిన్పల్లి నరసింహ, దయాకర్ చారి, పాల్గొన్నారు.

పండగ పూటా పస్తులేనా..?

- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె.ఉన్నికృష్ణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ బతకమ్మ, దసరా పండగ జరుపుకుంటుండగా, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామపంచాయతీ, మధ్యాహ్నం భోజన కార్మికులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె.ఉన్నికృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నేటికీ ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, పంచాయతీ, మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన వేతనం, బిల్లులు రాలేదన్నారు. పండగ పూట పస్తులు ఉండే దుస్థిని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. వెంటనే వేతనాలు, పెండింగ్ బిల్లులు ఇవ్వాలన్నారు. పండగ సందర్భంగా రాష్ట్ర ఉద్యోగులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఇప్పటికే జీతం ఇచ్చారు.. కానీ ఆశాలకు నెల వేతనం, రెండేండ్ల లెప్రసీ సర్వే డబ్బులు, పల్స్ పోలియో డబ్బులు ఇవ్వలేదన్నారు. అంగన్‌వాడీ వర్కర్లకు రెండు నెలల జీతం, ఆరు నెలల స్కూల్ కిరాయి, కూరగాయల బిల్లులు రాలేదన్నారు. అలాగే గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలల జీతం, మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన మూడు నెలల వేతనం, మూడు నెలల బిల్లులు ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి మనస్సు ఒప్పడం లేదా..? ఇదేనా ప్రజా పరిపాలన అంటే అని ప్రశ్నించారు. పై అధికారులు పని చేయకపోతే మెమోలు ఇచ్చి చర్యలు తీసుకుంటారు కానీ, వేతనం, బిల్లులు రావాలని అడిగితే తమకు తెలియదు, ప్రభుత్వాన్ని అడుక్కోండి అంటూ సమాధానాలు చెప్పడం సరికాదన్నారు. ప్రజా సేవ చేస్తున్న కార్మికుల పట్ల ఇలా చేయడం దుర్మార్గం అనీ, వెంటనే వారికి చెల్లించాల్సిన పెండింగ్‌లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.



కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో.. విద్యార్థినీ, విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన సరస్వతి దేవి పూజా కార్యక్రమంలో భాగంగా.. కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని వీ9 వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్‌ను అందజేశారు.
నవతెలంగాణ-బాలానగర్



డి. పోచంపల్లిలో ఆర్కే ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో.. నిర్వహించిన రాజ శ్యామల యాగానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని.. ఈ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజ శ్యామల యాగాన్ని నిర్వహించడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఎంటర్ప్రైజెస్ ఎండీ.రాంబాబు, బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ముందుకొస్తలేరు..!

- రేషన్ కార్డుల ఈకేవైసీకి లబ్దిదారుల అనాసక్తి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 80 శాతం కార్డులకే ఈకేవైసీ
- తుది గడువును మరోమారు పొడిగించిన ప్రభుత్వం
- డిసెంబర్ 31వరకు చివరి అవకాశం ఇచ్చిన సర్కార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రేషన్ సరఫరాలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈకేవైసీ ప్రక్రియ చేయించుకోవడానికి లబ్దిదారులు ముందుకొస్తలేరు. సెప్టెంబరు నెలాఖారుతోనే ఈ కార్యక్రమం ముగిసినప్పటికీ చాలా మంది ఈకేవైసీకి దూరంగా ఉన్నారు. గడువులోపు కేవలం 80శాతం లబ్దిదారులు మాత్రమే ఈకేవైసీ చేయించుకోవడంతో మిగతా 20శాతం లబ్దిదారులకు ప్రభుత్వం మరోసారి ఛాన్స్ ఇచ్చింది. డిసెంబర్ 31వ తేదీ వరకు గడువును పొడిగించింది.

రేషన్ బియ్యం సరఫరాలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం ఈకేవైసీని తీసుకొచ్చింది. రేషన్ కార్డులో పేరున్న ప్రతి కుటుంబ సభ్యునికీ ఈకేవైసీని తప్పనిసరి చేసింది. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) చేయించు కోకపోతే వారి పేరును కార్డులో నుంచి తొలగించి మిగతా వారికి రేషన్ కార్డు ఇచ్చేలా ఏర్పాటు చేసింది. అయితే ప్రభుత్వం ఇచ్చిన గడువు పూర్తయినప్పటికీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో దాదాపు 20 శాతానికి పైగా రేషన్ కార్డుదారులు ఇంకా ఈకేవైసీని చేయించుకోలేదు. గడువు ముగిసినా ఈకేవైసీపై కొందరు లబ్దిదారులు అనాసక్తి చూపిస్తుండటంతో ప్రభుత్వం మరోమారు ఈ ప్రక్రియ గడువును పొడిగించింది.

డిసెంబర్ 31వరకు పొడిగింపు..

సెప్టెంబర్ నెలాఖరుతో ఈకేవైసీకి గడువు ముగిసినా.. ఇంకా కొందరు కార్డుదారులు ఈ ప్రక్రియను చేయించుకోకపోవడంతో ప్రభుత్వం డిసెంబర్ 31వ తేదీ వరకు గడువును పొడిగించింది. కాగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 619 రేషన్ షాపులు ఉన్నాయి. మొత్తం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని 5.23 లక్షల రేషన్ కార్డుదారులకు ఈ రేషన్ షాపుల ద్వారానే బియ్యం సరఫరా చేస్తున్నారు. అయితే ఇందులో 80శాతం మాత్రమే ఈకేవైసీ చేయించుకున్నారు. మిగతా 20శాతం లబ్దిదారులు ఈకేవైసీ పై పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. దీంతో ప్రభుత్వం మరికొన్ని రోజులకు గడువును పెంచింది. దీంతో ఈసారైనా 100 శాతం ఈకేవైసీ అవుతుందో..? లేదో..? చూడాలి.

రేషన్ బియ్యం పక్కదారి..!

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం భారీగా పక్కదారి పడుతున్నట్టు భారీగా ఆరోపణలు ఉన్నాయి. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. అధికారులు చేస్తున్న నామమాత్రపు తనిఖీల్లో కూడా క్వింటాళ్ల కొద్దీ రేషన్ బియ్యం పట్టు బడుతున్నాయి. దీంతో రేషన్ సరఫరాలో అక్రమాలతోపాటు అక్రమ రవాణాను అరికట్టి అర్హులకే బియ్యం అందేలా చూసేందుకు గత ప్రభుత్వం ఈకేవైసీ నిర్ణయం తీసుకుంది. అయితే ఎన్నికలు రావడంతో అప్పటి ప్రభుత్వం దీన్ని పెద్దగా పట్టించుకోలేదు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసేందుకు సెప్టెంబర్ నెలాఖరు నాటికి గడువు విధించింది. కానీ జిల్లాలో 20శాతం కార్డుదారులు ఇంకా ఈజేవైసీ చేయించుకోలేదు. ఇందులో కొందరు నిరక్ష్యంతో ఈ ప్రక్రియకు దూరంగా ఉండగా, మరికొందరు ఇతర కారణాలతో ఈకేవైసీ చేయించుకోలేదు.. కొందరికి ఆధార్ నవీకరణ, బయో మెట్రిక్ వంటి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. కొంతమంది లబ్దిదారులు చనిపోయారు. వివాహాలు చేసుకుని కొందరు యువతులు అత్తారింటికి వెళ్లిపోయారు. మరికొందరు కొత్తగా కాపురాలు పెట్టారు. వీరికి రేషన్ కార్డులు మంజూరు కాలేదు. ఇలాంటి వారి పేర్లు తల్లిదండ్రులతోపాటు రేషన్ కార్డుల్లో కొనసాగుతున్నాయి. అయితే ఆధార్ అనుసంధాన సమయంలో చిరునామాలు తేడా రావడంతో ఈ ప్రక్రియలో సమస్యలు ఎదురవుతున్నాయి. ఇక చనిపోయిన వారు, నకిలీ పేర్లు కూడా భారీగానే ఉన్నట్టు సమాచారం. క్షేత్రస్థాయిలో పలు సమస్యలు ఉన్నప్పటికీ కొత్తకార్డులు లేకున్నా గతంలో కొందరికి ఇచ్చిన ఆహార భద్రత కార్డులు ఆధారంగా రేషన్ బియ్యం పంపిణీ సాగుతోంది. ఇదిలా ఉంటే లబ్దిదారుల పేరుతో కొందరు రేషన్ డీలర్లు రేషన్ నిల్వలను పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈకేవైసీతో ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పడనుంది.

పేదలకు వరం సీఎం సహాయ నిధి



- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేదలకు వరం సీఎం సహయ నిధి అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకనంద్ అన్నారు. పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 130 - సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ నర్సింహ బస్తీకి చెందిన సన కౌసర్ భర్త ఫరీద్, 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రసూన నగర్‌కు చెందిన కె. ఆకిర తండ్రి వెంకటేశ్వర రావు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని.. స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సన కౌసర్ రూ.2 లక్షల50 వేలు, కె.అకిర రూ.2 లక్షలు ఎల్‌ఓసీ మంజూరు చేయించి లబ్ధిదారులకు బుధవారం చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా నిస్తుందన్నారు.

మహాలక్ష్మి అమ్మవారి సేవలో ఎమ్మెల్యే..

కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ప్రశాంత్ నగర్, 130 - సుభాష్ నగర్ డివిజన్ మోడీ బిల్డర్స్‌లలో నిర్వహించిన అమ్మవారి నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాల్గొన్నారు. అమ్మవారికి మహా హారతినిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అష్టైశ్వర్యాలు ప్రసాదించే మహాలక్ష్మి అమ్మవారి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి మాజీ సర్పంచ్ చింతల దేవేందర్ యాదవ్, చింతా యాదవ్, గుబ్బాల లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి, చారి, హరిబాబు, విజయ భాస్కర్ రెడ్డి, మహేష్, రాజేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



దసరా పండుగ సెలవులకు ఊరెళ్తున్నారా.!

- జాగ్రత్తలు పాటించండి.. చోరీలు నివారించండి
- బాలానగర్ ఇన్ స్పెక్టర్ నరసింహ రాజు



నవతెలంగాణ-బాలానగర్

సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు దసరా పండుగ సెలవులకు వివిధ ప్రాంతాలకు ఊరు వెళ్లాల్సి వస్తే తమ విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్‌లలో భద్రపరుచుకోవాలని, లేదంటే తమ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో కూడిన విలువైన పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో నరసింహారాజు సూచనల ప్రకారం సెలవులలో బయటకు వెళ్తున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్‌ను ఏర్పాటు చేసుకోవడం మంచిందని తెలిపారు. మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళం అమర్చుకోవడం మంచిదని, తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే మీస్థానిక పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాల న్నారు. మీ కాలనీలో ఎవరైనా అనుమానంగా లోపల, బయట కొన్ని లైట్లు వేసివుంటే మంచిదన్నారు. వివాదాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి లేదా డయల్ 100కు ఫోన్ సమాచారం ఇవ్వాలన్నారు. మీ వాహనాలను మీ ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకుని, మీ ద్విచక్ర వాహనాలకు తప్పని సరిగా తాళాలు వేయండని, మీకు వీలైతే చక్రాలకు చైన్స్‌తో కూడా లాక్ చేసుకోవాలన్నారు. నమ్మకమైన వాచ్ మెన్‌లను మాత్రమే సెక్యూరిటీ గార్డులుగా నియ మించుకోవాలని, మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్ లైన్‌లో ఎప్పటికప్పుడు చూసు కుంటూ ఉండాలన్నారు. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్లు, పాల ప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలని, మెయిన్ డోర్‌కు తాళం వేసినప్పటికీ అది కనిపించకుండా కర్టెన్స్‌తో కవర్ చేయడం మంచిదని, బయటకు వెల్లేటప్పుడు ఇంటి ఇంటి దగ్గర మీకు నమ్మకమైన పరిసరాల పొరుగు వాళ్ళకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పాలన్నారు. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు ఇంటిలోపల సీసీసీ కెమెరాలు అమర్చుకుని డివిఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో ఉంచారు. అల్మారా కప్ బోర్డ్స్‌కు సంబంధించిన తాళాలు కామన్ వీరియా అయిన చెప్పుల స్టాండ్, పరుపులు దిండ్ల క్రింద, అల్మరా పైన, డ్రెస్సింగ్ ట్రేడెస్సింగ్‌లో కప్ బోర్డ్స్‌లో ఉంచ కుండా మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో ఉంచుకోవాలన్నారు. ఎవరిమీదైనా అనుమానం వస్తే 100 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలని ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు ప్రజలకు సూచించారు.

శాసనమండలి చీఫ్ విప్‌గా పట్నం మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసమండలి చీఫ్ విప్‌గా పదవి బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా.. వారిని కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధమ్మని శ్రావణ్ కుమార్, డాక్టర్ అవిజే.జేమ్స్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, ఎన్.ఎం.సి కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్ : మండలి చీఫ్ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన పట్నం మహేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్‌ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి కలిసి పూల గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి అందరికీ అందుబాటులో ఉండాలి : బండి

కూకట్‌పల్లి : శాసనమండలి చీఫ్ విప్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పట్నం మహేందర్ రెడ్డిని బుధవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అసెంబ్లీ ఆవరణలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భవి ష్యత్తులో మహేందర్ రెడ్డి పార్టీలో మరిన్ని ఉన్నత పద వులు అధిష్టించాలని, కార్యకర్తలకు, నాయకులకు నిరం తరం అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. నాయ కులు శేరి సతీష్ రెడ్డి, ప్రవీణ్, అరవింద్ రెడ్డి, ఫణి కుమార్, మణి తదితరులు పాల్గొన్నారు.



సామ్రాజ్యవాదులకు చెమటలు పట్టించిన చేగువేరా



- సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పేదల కష్టాలు తీర్చడానికి సామ్రాజవాదంపై సాయుధ విప్లవం ఒకటే మార్గం అని సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం అన్నారు. వీరుడుప్రపంచ విప్లవకారుడు ఎర్నెస్ట్ చేగువేరా వర్ధంతి సందర్భంగా బుధవారం హెచ్‌ఎంటి హిల్స్ కామ్రేడ్ ఎల్ డి ప్రసాద్ ఇంటి వద్ద సీపీఐ(ఎం) పార్టీ కూకట్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో .. చేగువేరా చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాదులకు చెమటలు పట్టించిన చేగువేరా అని అన్నారు. ఆయన ఒక స్ఫూర్తి ప్రదాత యువతరానికి నిరంతర ప్రేరణ సామ్రాజవాదులకు సింహ స్వప్నం ఆయన బతికింది కేవలం 39 సంవత్సరాలు అయినా వందల ఏండ్లకు సరిపడ పోరాట స్ఫూర్తిని అందించిన చిరస్మరణీయుడన్నారు. నేటికీ చాలా మంది వారి దుస్తులపై వాహనాలపై ఆయన చిత్రాన్ని ముద్రించుకుంటారన్నారు. అమెరికా దానికి వంత పాడుతున్న పెట్టుబడిదారు దేశాలను వారు ప్రోత్సహించే నియంతలకు చెమటలు పట్టించిన అగ్నికనం ఆయనే ప్రపంచ సోషలిస్టు నేత ఎర్నెస్ట్ చేగువేరా అన్నారు. తన చిన్నతనం నుండే సామ్రాజ వాదానికి వ్యతిరేకంగా పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా అమెరికా దేశంలో మోటార్ సైకిల్ పై ప్రయాణం చేస్తూ పేదల కష్టాలను తెలుసుకున్నాడని వాటిని చూసి చలించి పోయిన చేగువేరా ఆయా దేశాల్లో విప్లవాలను తీసుకురావడానికి ఉద్యమాలు నడిపాడని అన్నారు. తన చిన్నతనం నుండే సామ్రాజవాదానికి వ్యతిరేకంగా పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా అమెరికా దేశంలో మోటార్ సైకిల్ పై ప్రయాణం చేస్తూ పేదల కష్టాలను తెలుసుకున్నాడని వాటిని చూసి చలించి పోయిన చేగువేరా ఆయా దేశాల్లో విప్లవాలను తీసుకురావడానికి ఉద్యమాలు నడిపాడని కోనియాడారు. ఫెడరల్ కాస్ట్రో అధ్యక్షతన ఏర్పడిన సామ్యవాద ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా బ్యాంక్ అధ్యక్షుడుగా సేవలు అందించాడని పేర్కొన్నారు. అనేక దేశాలు పర్యటిస్తూ భారతదేశాన్ని కూడా 1959లో సందర్శించారని అభివృద్ధి చెందుతున్న దేశాలపై అమెరికా పెత్తనాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడని అలాంటి సామ్రాజ్య వాద దేశాలపై ఉక్కు పాదం మోపాలని చేగువేరా నిరంతరం తపించాడన్నారు. హైక్రాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో క్యూబా తరఫున పాల్గొని దక్షిణాఫ్రికాలోని జాతివేక్షితపై లాటిన్ అమెరికాలోని వివిధ దేశాల నియంత పాలనపై సామ్రాజ్యవాద దేశాల ప్రభావాన్ని గొంతె తీ చాటాడని అన్నారు. క్యూబా విప్లవానికి నాంది పలికాడని పేర్కొన్నారు. ఇతర పేద దేశాల్లో విప్లవాన్ని తీసుకురావడానికి క్యూబా నుంచి బయలుదేరి కాంగో బో లివియా వెళ్లి అక్కడి పోరాటంలో 1967 అక్టోబర్ 9న మరణించాడని తెలిపారు. కావున 20వ శతాబ్దపు అత్యంత ప్రభావంతమైన వ్యక్తుల్లో చేగువేరా ఒకడిగా నిలిచాడు అంటే మాటలు కాదు.. యువతకు ఆయన ఒక ప్రపంచానికి ఐకాన్ అన్నారు ఆయన స్ఫూర్తితో యువత పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, కమిటీ సభ్యులు వి శివ ప్రసాద్, ఎల్ డి ప్రసాద్, పి ధర్మారావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో చైర్ పర్సన్ సుంకరి కృష్ణవేణి కృష్ణ ఆధ్వర్యంలో.. బుధవారం తెలంగాణ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించినారు, చైర్ పర్సన్ మున్సిపల్ మహిళ అధికారులు, మున్సిపల్ మహిళ సిబ్బంది అందరితో బతుకమ్మ ఆడటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ రావు, మున్సిపల్ మేనేజర్ ఎస్.సునంద, మహిళా బిల్ కలెక్టర్లు మహిళ రిసోర్స్ పర్సన్స్, మహిళా గ్రూపు సభ్యులు, మహిళ కంప్యూటర్ ఆపరేటర్స్, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు..

బాలానగర్ : కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ భవనంలో యూనియన్ సీఐటీయు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో.. ఆశా వర్కర్స్ యూనియన్ బతుకమ్మ సంబరాలు సీఐటీయూ అనుబంధ సంఘము ఆధ్వర్యంలో.. ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి బలాపురం రాజశేఖర్, ఆశా వర్కర్స్ యూని యన్ నాయకురాలు సబియా పాల్గొన్నారు. ఈ మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటేనే ఆడపడచుల పండుగని, బతుకమ్మ అంటే మా ఆడపిల్లను బతకనిద్దాం, ఎదగ నిద్దామని, ఆడ పిల్లలను పుట్టు నిద్దాం, బతుకనిద్దాం, చదవనిద్దాం, వారిని ఎదగనిద్దామని అన్నారు. మహిళలు లేనిదే సమాజమే లేదన్నారు. నేడు బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపిల్లలని అన్ని రంగాలలో ముందుకు నడిపించాలన్నారు. ఈ సందర్భంగా ఆశా మహిళా మణులు విజయ, మంజుల తదితరులు పాల్గొన్నారు.



పూలను పూజించే పండగ బతుకమ్మ

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ

నవతెలంగాణ-సిటీబ్యూరో



పూలనే దేవతగా భావించి పూజించే పండుగ బతుకమ్మ పండుగ అనీ, , ఈ పండుగను 7 రోజులుగా ఎంతో ఉత్సహంగా జరుపుకుంటు న్నామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అన్నారు. కలెక్టరేట్ ప్రాంగ ణంలో ఎస్సీ సంక్షేమ, షెడ్యూల్ తెగలు, విద్యా, పౌర సరఫరాల శాఖల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా బతుకమ్మలను తయారు చేసి కలెక్టరేట్‌లోని మహిళా అధికారులు, సిబ్బందితో కలిసి డీఆర్‌వో ఆనందోత్సహాలతో బతుకమ్మ ఆడారు.

ఘనంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్ర నగర్ కాలనీలోగల, కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో దసరా పర్వదినం సందర్భంగా.. శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా.. శ్రీ దుర్గాదేవి అమ్మవారి పూజ కార్యక్రమంలో కుటంబ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన సతీమణి శ్యామల దేవి, కుమారుడు పృథ్వి గాంధీ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవ రాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాధవరం రామారావు, నాయినేనీ చంద్రకాంత్ రావు, మన్నే కృష్ణ, ఏకాంత్ గౌడ్, అల్లం మహేష్, క్రాంతికుమార్, విక్రమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో ఎర్రబెల్లి సతీష్ రావు..

ఆల్విన్ కాలని డివిజన్, పీజేఆర్ నగర్‌లో దసరా నవ రాత్రుల ఉత్సవాల సందర్భంగా.. శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, సంతోష్, అజయ్, దీపక్, రాహుల్, శ్రీకాంత్, వినీత్, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



సరస్వతి పూజ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి..

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్, సుమిత్రానగర్‌లోని కనకదుర్గమ్మ దేవాలయం దగ్గర జరిగిన.. సరస్వతి పూజ, అన్నదాన కార్యక్రమంలో స్థానిక నాయకులు భక్తులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రోజా దేవి మాట్లాడుతూ..కనకదుర్గమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులందరినీ సన్మానించింది. అమ్మవారి దేవాలయానికి వచ్చిన భక్తులు అందరికీ, అలాగే సహకరించిన అందరికీ కూడా అమ్మ ఆశీర్వాదాలు ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు.



బతుకమ్మ దసరా ఉత్సవాలకు ఆహ్వానం..

ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో.. అంగరంగవైభవంగా నిర్వహించే బతు కమ్మ దసరా ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాల ని.. మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మజర్ తదితరులు పాల్గొన్నారు.



ఆడబిడ్డల వివాహాలకు అండగా ఉప్పల

నవతెలంగాణ-నాగోల్

ఆడబిడ్డల వివాహాలకు అండగా ఉప్పల ఫౌండేషన్ నిలుస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. నాగోల్ డివిజన్ బండ్లగూడకు చెందిన రేణుక వివాహానికి సహాయ సహకారాలు అందించాలని కోరుతూ నాగోల్ డివిజన్‌లోని కో ఆపరేటివ్ కాలనీలో గల ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో శ్రీనివాస్ గుప్తను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తోచిన సహాయ సహకారాలను అందిస్తున్నట్టు తెలిపారు. అనంతరం పెళ్లికూతురు రేణుకకు మంగళసూత్రం, మెట్టెలు, చీర గాజులను అందజేశారు. ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక పేద కుటుంబాలకు చెందిన వారికి మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులను అందజేసినట్టు తెలిపారు.



బాలాపూర్ ఇన్‌స్పెక్టర్‌గా సుధాకర్

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా సుధాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న భూపతి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో సుధాకర్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న భూపతిని ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది పూల మాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.





ఎన్టీఆర్ నగర్ సమస్యలు పరిష్కరించండి

- కలెక్టర్‌ను కోరిన సీపీఐ నాయకులు

నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎన్టీఆర్ నగర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్‌ను సీపీఐ నాయకులు కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ సరూర్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో బస్తీలో నెలకొన్నటువంటి సమస్యలను బుధవారం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ ఫేస్ టులో తాగునీటిలో మురుగు నీరు కలుస్తుందనే విషయాన్ని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసు కువెళ్లినా పరిష్కారం కావడం లేదు అన్నారు. ఆన్ లైన్‌లో ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కావ డం లేదన్నారు. వర్షాకాలంలో బస్తీవాసులు వరద వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓపెన్ నాలా మంజూరైనా సంవత్సరం దాటినా ఇంతవరకు పనులు జరగడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి స్థానిక సమస్యలపైన దృష్టి సాదించాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సీపీఐ సరూర్ నగర్ మండల సహాయ కార్యదర్శి బోయపల్లి రాములు గౌడ్, ఏఐటీసీ సరూర్ నగర్, మండల కార్యదర్శి ఎం మదిలేటి, వాసులు, లక్ష్మీ, రమాదేవి, అనురాధ, ముత్తమ్మ, అనిత, సంధ్య ,అనిత తదితరులు ఉన్నారు.



ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రమోహన్
- సీపీఐ(ఎం) ఆటోనగర్ కార్యదర్శిగా మెట్టు లింగం యాదవ్ ఎన్నిక

నవతెలంగాణ - వనస్థలిపురం

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రమోహన్ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆటోనగర్ శాఖ ప్రథమ మహాసభకు కామ్రేడ్ మెట్టు కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రమోహన్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డిలు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 15 నుండి జరుగు ప్రచార ఉద్యమంలో సభ్యులందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ గవర్నమెంట్ అవినీతికి వెన్నుదన్నుగా ఉండి, అవినీతిలో భాగస్వామ్యం అవుతుందని ఆరోపించారు.

బీజేపీ ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ, ప్రజావ్యతిరేక విధానాలని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. నిత్యావసర సరుకులు కొండెక్కి కూర్చుంటే, ప్రజా అవసరాల సరుకులన్నీ బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్నాయన్నారు. అధిక ధరలకు విక్రయిస్తుంటే చోద్యం చూస్తుందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక కోడ్స్‌ను రద్దు చేయాలని, కనీస వేతన చట్టాన్ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఆటోనగర్ సీపీఐ(ఎం) నూతన శాఖ కార్యదర్శిగా మెట్టు లింగం యాదవ్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ సభ్యులుగా మెట్టు లక్ష్మణ్, గడ్డం సత్యనారాయణ, మెట్టు లింగస్వామి, సింగం వీరయ్య, సురేష్, మల్లేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.





ఎల్బీనగర్‌లో ఎమ్మార్పీఎస్ నిరసన



నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎల్బీనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల దగ్గర ఎమ్మార్పీఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. మహనీయుల విగ్రహాల దగ్గర నుండి సరూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టినారు. అనంతరం సరూర్‌నగర్ తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సుధాకర్ మాదిగ మాట్లాడుతూ డీఎస్సీ ఫలితాల్లో ఎస్సీ వర్గీకరణ చేయకుండా సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 11065 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం అంటే మాదిగలకు అన్యాయం చేయడమే అన్నారు. 1 ఆగస్టు 2024 నాడు సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ అన్ని రాష్ట్రాల కన్నా ముందు చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి..ఆ హామీని తుంగలో తొక్కి, మాలల ప్రలోభాలకు లొంగి మాదిగలకు అన్యాయం చేస్తున్నాడు అని విమర్శించారు.

రాబోయే రోజుల్లో మాదిగలు మరియు ఉప కులాలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసనలో డి ప్రకాష్ మాదిగ, నియోజకవర్గ కార్యదర్శి కొమ్ము రాజశేఖర్, కొత్తపేట డివిజన్ ఇంచార్జి ఎం. రాజు మాదిగ, చంపాపేట్ డివిజన్ ఇంచార్జి బుచ్చన్న మాదిగ, హయత్ నగర్ డివిజన్ ఇంచార్జి లింగం మాదిగ, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ ఇంచార్జి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మొండి కత్తి పరశురాం మాదిగ, ఇరుగు రవి మాదిగ, సాయి మాదిగ, కృపాకర్ మాదిగ, పుల్లయ్య మాదిగ, మధు, సురేష్ మాదిగ, నరసింహ, సాయి మాదిగ, రవి మాదిగ, లోకేష్ మాదిగ, రంగయ్య మాదిగ, అడివి మాదిగ, ప్రకాష్ మాదిగ, సుమన్ మాదిగ, శీను మాదిగ, బైండ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

'డ్రయినేజీ వ్యవస్థను మెరుగు పరుస్తాం'



నవతెలంగాణ- మలక్‌పేట్

డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగు పరుస్తామని ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. మలక్‌పేట్‌లోని రాయల్టన్ కాలనీలో బుధవారం జీహెచ్ఎంసీ, వివిధ శాఖ అధికారులతో కలసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ భారీ వర్షాలు కురిసినప్పుడు రహదారులపై నీరు నిలుస్తుందని, ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నాలాల పూడిక తీయాలని అధి కారులకు ఆదేశించారు. శానిటేషన్ లోపించకుండా బ్లీచింగ్ చల్లాలని సూచించారు. ఆయా ప్రాంతాలలో దెబ్బ తిన్న సిమెంట్ రోడ్లను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట వివిధ శాఖ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ బీరప్ప విగ్రహ ప్రతిష్టాపనకు కేటీఆర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలో ఏర్పాటు చేయనున్న బీరప్ప దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌కు బడంగ్‌పేట్ కురుమ సంఘం నేతలు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆహ్వాన పత్రికను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భీమిడి జంగా రెడ్డి, బడంగ్‌పేట్ కురుమ సంఘం యువ నాయకులు గౌర సాయి కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి, కర్రె బల్వంత్, నందినేని నరేందర్ రెడ్డి, సామ సుదర్శన్ రెడ్డి, గట్టు మహిపాల్, భీమా జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



నేటి యువత చేగువేరాను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేస్-3 భూ పోరాట కేంద్రంలో బుధవారం విప్లవ వీరుడు చేగువేరా 57వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తర్వాత ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాది రెడ్డిలు మాట్లాడుతూ యువతరం చేగువేరాను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఆయన పేరు వింటే చాలు ప్రపంచంలో చాలామందికి రక్తం గర్వంతో ఉప్పొంగుతుంది, తెలియని వైబ్రేషన్ మొదలవుతుందన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలు, ఆవేశం ఎంతోమంది యువతకు స్ఫూర్తిదాయకం, తెగింపే ఊపిరైన రోజు విప్లవం మొదలవుతుందన్నారు. బానిసత్వాన్ని ప్రశ్నించి తిరగబడిన రోజు పోరాటమే బలమవుతుందన్నారు. ధైర్యమే ఇంటిపేరుగా చరిత్రలో పేరు నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, అబ్దుల్లాపూర్ మండలం అధ్యక్షులు భూక్యా వినోద్ నాయక్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు సంజీవ, సీపీఐ మండల నాయకులు కేతరాజు నరసింహ, నారాయణరెడ్డి, నిరంజన్, గణేష్, వీరేష్, నరేష్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రాళ్లగూడెం రామకృష్ణారెడ్డికి అభినందనలు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డికి టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమించిన శుభ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ బుధవారం అభినందనలు తెలిపారు. తర్వాత శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డిని, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు కార్పొరేషన్ బీజేపీ సభ్యత్వ నమోదు ఇంచార్జి బడంగ్ పేట్ మాజీ సర్పంచ్ నడికూడ యాదగిరి కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాపరెడ్డి, మంత్రి మహేష్, జిల్లా యువ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, యాతం వెంకటేష్, గూడూరు శేఖర్ రెడ్డి, తోట ఆరేందర్ రెడ్డి, గడ్డం శ్రీకాంత్ రెడ్డి, మోతకాని యాదగిరి, కె.అరవింద్, ప్రవీణ్ గౌడ్, పవన్, మధు తేజ, శివ, మహేందర్, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురంలోని ఆటోనగర్ పారిశ్రామిక వాడలో ఉన్న హమాలీ కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, హయత్‌నగర్ మండల నిర్మాణ బాధ్యులు సామిడి శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రమావత్ సక్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోనగర్‌లో అనేక గోదాములలో పని చేస్తున్న హమాలీ కార్మికులకు పనికి తగినటువంటి వేతనాలు రావడం లేదన్నారు. అనేక మంది హమాలీ కార్మికులు ఆటోనగర్‌లోనే ఉన్నారని గుర్తు చేశారు. హమాలీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, వారికి ఈఎస్ఐ, పీఎఫ్‌ను వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆటోనగర్లో హమాలీ సంఘం రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్, హమాలీ సంఘం అధ్యక్షులు కే. నాగేశయ్య, ప్రధాన కార్యదర్శి ఎ.కోండన్న, కుర్మయ్య, బాల నర్సింహ, చంద్రశేఖర్, శరణప్ప, హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్ రెడ్డిని కలసిన సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

ఇటీవల గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా నియమితులైన చిలుక మధుసూదన్ రెడ్డిని సీఐటీయూ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డితో చర్చించినట్టు తెలిపారు. ప్రధానంగా కార్మికుల లైసెన్స్, మార్కెట్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. చంద్రమోహన్, ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎం. వీరయ్య, స్థానిక యూనియన్ అధ్యక్షులు ఎస్. డి మసూద్, నాయకులు షరీఫ్, సిహెచ్ వెంకన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత పూజలో పాల్గొన్న నాయకులు



నవతెలంగాణ-హయత్ నగర్

మన్సూరాబాద్‌లోని పోచమ్మ ఆలయంలో బుధవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విటల్ రెడ్డి, గణేష్ యాదవ్, జక్కిడి రఘు వీర్ రెడ్డి, రామ్ కోటి, అమర్‌నాథ్ గౌడ్, ఎంజాల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చంపాపేట్



డివిజన్ పరిధిలోని దుర్గా భవాని నగర్ రోడ్ నెంబర్ 7 వద్ద జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని బుధవారం చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి దర్శించుకున్నారు. తర్వాత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, నరేందర్ రెడ్డి, అభి, విశాల్, సచిన్, సంపత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -చంపాపేట్



నియోజకవర్గం కుర్మాగూడ డివిజన్ చంద్రన్న హాట్స్ పరిధిలోని భవానియూత్ అసోసియేషన్ మండపంలో దుర్గామాత దసరా నవరాత్రి ఉత్సవానికి యాకుత్‌పురా నియోజకవర్గం పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గీత గోవింద్ సాగర్ హాజరయ్యారు. తర్వాత పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్, మదన్న పేట్, ఐఎస్ సదన్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రటరీ గీత గోవింద్ సాగర్, భగత్ కుమార్, రాజు, సోనీ, బాబా, నవీన్, వంశీ, చిన్నా, నరేష్ సాయి, బిట్టు, తరుణ్, దిరాజ్, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మలక్ పేట్



మలక్‌పేట్ సుబ్రహ్మణ్యేశ్వర కాలనీలో దేవి నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన కనకదుర్గ దేవి విగ్రహానికి సరస్వతి దేవి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా చికోటి ప్రవీణ్, విద్యార్థులు, కాలనీవాసులు ప్రత్యేక పూజలు చేశారు.

నవతెలంగాణ - వనస్థలిపురం



హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని రాజప్పనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సందర్శించారు. తర్వాత ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం తూర్పు 22 కాలనీల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు దీపావళి శ్రవణ్ కుమార్, కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నాగోల్



కొత్తపేట మోహన్‌నగర్‌లో మోహన్‌నగర్ ఉత్సవ సమితి, శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి పూజకు బుధవారం టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. తర్వాత ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్ గుప్త, శ్రీధర్ గుప్త, ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం



దేవి నవరాత్రుల్లో భాగంగా బుధవారం హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని సుష్మా సాయి నగర్ కాలనీ నందు నిర్వహించిన పూజకు ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తా లక్ష్మారెడ్డి, దీపావళి శ్రవణ్, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, సునీల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

'పగిలిన తాగునీటి పైపులైన్‌ను బాగు చేయండి'

నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్ రింగ్ రోడ్డు పక్కన గుంటి జంగయ్య కాలనీ దగ్గర కొన్ని రోజుల నుంచి కృష్ణ వాటర్ పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతుంది. దీంతో బాటసారుల, వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. నీరు రోడ్డుపైన నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి, కాలనీవాసులు రోగాల భారీన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గుంటి జంగయ్య కాలనీవాసులు.. వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కుట్ల నర్సింహా యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన నరసింహా యాదవ్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు డీజీఎం, ఏఈలు స్పందించి బాగు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెనీగా నరేష్(లడ్డూ), కన్నా, బాలకృష్ణ, శ్రీను పాల్గొన్నారు.





పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు

నవతెలంగాణ-హయత్‌నగర్

పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధించింది న్యాయస్థానం. వివరాలు ఇలా ఉన్నాయి. 2019లో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫాతిమా నగర్‌లో నివాసం ఉంటున్న మహ్మద్ అల్తా జిలానీ..ఇతని స్వస్థలం నిజామాబాద్ జిల్లా. అత్యాచారం, పోక్సో కేసులో ఉన్న ఆధారాలను బట్టి నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ రంగారెడ్డి జిల్లా కోర్ట్ నిందితుడికి జీవిత ఖైదుతో పాటు 20వేల రూపాయల జరిమానా విధించినట్లు బుధవారం తీర్పు వెలువరించింది. బాధితురాలికి రూ.5లక్షల నష్టపరిహారం కూడా అందజేశారు.

నాగోల్ సీఐగా సూర్య నాయక్

నవతెలంగాణ- నాగోల్

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐగా ఎ.సూర్య నాయక్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా నాగోల్ పోలీస్ స్టేషన్‌లో సీఐగా పనిచేసిన సుధీర్ కృష్ణ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా..ఆయన స్థానంలో ఉప్పల్ ట్రాఫిక్ సీఐగా పనిచేస్తున్న ఎ.సూర్య నాయక్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. 2007 బ్యాచ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగంలో చేరిన సూర్య నాయక్ వివిధ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించి సీఐగా పదోన్నతి పొంది వనపర్తి, అలంపూర్, నల్గొండ జిల్లాలలో సీఐగా పనిచేసి 8 మాసాల కిందట ఉప్పల్ ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం అందరి సహకారం తీసుకుంటామని తెలిపారు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు తమ దృష్టికి వస్తే..చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





బోయిన్‌పల్లి ముస్లిం బోర్డుకు నూతన అధ్యక్షులుగా షరీఫ్ అతఉల్లా ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జంపన్న ప్రతాప్, అష్రఫ్, సదా నంద్, బల్వంత్ రెడ్డి, బాలరాజు యాదవ్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కంటోన్మెంట్



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బోరబండ బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మ వారి మండపాన్ని కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సందర్శించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు.
నవతెలంగాణ - జూబ్లీహిల్స్



నూతన ఉపాధ్యాయులకు టీఎస్‌యూటీఎఫ్ హెల్ప్ డెస్క్

- వారి సేవలను అభినందిస్తూ..

బ్యానర్ వద్ద సెల్ఫీలు తీసుకున్న టీచర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో డీఎస్సీ-2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు బుధవారం ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ఉపాధ్యాయులకు గన్ ఫౌండ్రిలోని మహబూబియా పాఠశాలలో ఐడీ కార్డుల పంపిణీ చేయగా.. ఈ సందర్భంగా హాజరైన అభ్యర్థులకు టీఎస్‌యూటీఎఫ్ హైదరాబాద్ జిల్లా నాయకులు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి సూచనలు సలహాలు అందించారు. అనేకమంది నూతన ఉపాధ్యాయులు టీఎస్‌యూటీఎఫ్ సంఘం చేస్తున్న కృషిని అభినందిస్తూ.. ఆ సంఘం బ్యానర్ దగ్గర సెల్ఫీలు తీసుకున్నారు. భవిష్యత్‌లో వారికి సహకారం అందించడానికి వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని నాయకులు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, జిల్లా అధ్యక్షులు రాజారావు, ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్, జిల్లా కార్యదర్శులు కవిత, విద్య, భాషా, రామస్వామి, జిల్లా కమిటీ సభ్యులు విజయలక్ష్మి, రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- టీజీఈ జేఏసీ చైర్మెన్ జగదీశ్వర్, కార్యదర్శి శ్రీనివాస్
- స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో

ఘనంగా బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మెన్, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియర్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్, టీజీవో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, కోశాధికారి ప్రేమ్ కుమార్, వారి కార్యవర్గం అధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో జేఏసీ చైర్మెన్, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియర్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్, టీజీవో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటేష్, సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి శంకర్, జనగాం డీఈవో రాము ముఖ్యఅతిథిగా పాల్గొని సరస్వతీ దేవీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకల్లో టీఎన్జీవో నగర కార్యదర్శి శ్రీకాంత్, సెక్రటరీ హరి, అసోసియేట్ ప్రెసిడెంట్ నహిరెడ్డి, కార్యాలయ ఏడీ శ్రీనివాస్ రెడ్డి, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ జూపల్లి నర్సింగ్ రావు, ఫోరం ప్రెసిడెంట్ నర్సింహ్మారెడ్డి, జాయింట్ సెక్రటరీలు సుజాత, గీతా, బీసీ సెల్ స్టేట్ సెక్రటరీ బాలాజీ, పీఆర్వో జహంగీర్, ఏపీఆర్వో వహీద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యక్షులు బి. రవి, రుగేష్, జేటీ ముక్తాధర్, జయంతి, ఈసీ పబ్లిసిటీ సెక్రటరీ ఎంవై రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫెరోజ్ అహ్మద్, ఈసీ ముజాహిద్ అలీ, ప్రియాదేవ్ ఠాకూర్, సచిదానంద చారి, పవన్, యూగేందర్, శేఖర్, సుదర్శన్, రమేష్, సూర్య, అరుణ, అనురాధ, జి.రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని అనంత సరస్వతి నగర్ లో దేవి నవరాత్రుల సందర్భంగా బుధవారం జ్ఞాన సరస్వతి దేవాలయంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబు, సత్యనారాయణ, బి కే శ్రీనివాస్, సిక్కా ప్రభాకర్ గౌడ్ కిషోర్ ఇంద్రసేనారెడ్డి, సత్తయ్య, యాదగిరి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-నేరేడ్ మెట్

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE - CUM - XIV ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGAREDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.NO. 790 OF 2024

BETWEEN:
MULUKALA LEELAVATHI@ M. LEELAVATHI And 2 OTHERS
...PLAINTIFFS
AND
THE TAHASILDAR, Hayath Nagar MRO & Another
...DEFENDANTS
TO
ALL CONCERNED

NOTICE

Please take notice that the Plaintiffs herein have filed the above Suit seeking declaration to declare them as the legal heirs of Late Mulukala Rama Chary and the same is posted to 05.11.2024 by the Hon'ble Court to receive the objections of persons opposing. If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief, they may put forth their objections before the Hon'ble Court on 05.11.2024 at 10:30 a.m. either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.

SCHEDULE OF PROPERTY

All that the part and piece of the Land bearing Plot No.157 in Survey Nos.167/7 and 167/11 admeasuring 210 Sq. Yds or 175.56 Sq. Mtrs., situated at Koheda Village, Hayathnagar Revenue Mandal, Rangareddy District, Under Koheda Gram Panchayath, Under Regis tration Sub-District, Pedda Amberpet, Telangana
Bounded by: NORTH : Plot No.156, **SOUTH** : Plot No.158, **EAST** : Plot No.167, **WEST** : 25' Wide Road. Hence, this NOTICE,
[BY ORDER OF THE COURT]
G. RAVINDER, Advocate

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
O.S.No.354 OF 2021

Between:
Pannala Nagi Reddy and others
...Plaintiffs
AND
Vakiti Indra Reddy and others
...Defendants
To
4. Beemidi Jayamma, W/o. Ram Reddy, Age 58 years, Occ: Agriculture, R/o. Ambala Village, Mothkur Mandal, Yadadri-Bhongir District.
5. Jakka Janardhan Reddy, S/o. Ramalaxma Reddy, Age 57 years, Occ: Business,R/o. H.No.7-9-238/A, Navajeevan Nagar, Bala nagar, Hyderabad-500011.
6. Jakka Sathi Reddy, S/o. Ramalaxma Reddy, Age 56 years, Occ: Business, R/o.H.No.7-9-238/A, Navajeevan Nagar, Bala nagar, Hyderabad-500011.

NOTICE

That the above case is filed by the plaintiffs against the defendants for Cancelation of the Registered Sale Deed and also for Perpetual Injunction in respect of the Suit Schedule Property and said matter is posted on 28-10-2024 for your appearance. If you fail to appear on 28-10-2024 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.
(BY ORDER OF THE HON'BLE COURT)
S.SREEKANTH
ADVOCATE: BHONGIR.

IN THE COURT OF THE HON'BLE XXVIITH ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: SECUNDERABAD
I.A. No. 52 OF 2024
IN
O.S. NO.48OF 2022

BETWEEN:
M. Jayanthi &another
...Petitioners/Plaintiffs
AND
Mr. Sailesh Kumar Gujjar
...Respondent/Defendant
Mr. Sailesh Kumar Gujjar, S/o Late Nagender Rao Gujjar Aged 55, Business, at 4-1-42, 43, 45/A, Old Bhoiguda, Secunderabad 500 003
...Respondent/Defendant
హైడ్రా అంటే హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ సింపుల్ గా హైడ్రా అని పిలుస్తున్నాం. ఈ హైడ్రా గతంలోనే ఉన్నప్పటికీ నేడు విస్తృతంగా ప్రచారానికి వచ్చింది. హైదరాబాదు పరిధిలోని అంటే జీహెచ్ఎంసి పరిధి అనగా ఔటర్ రింగ్ రోడ్డు లోపల వైపు ఉన్న చెరువులను గుంటలను పరిరక్షించడం రక్షించడం దీని ప్రధాన బాధ్యత. కబ్జాలకు గురికాకుండా చూడటం హైడ్రా విధి విధానం. దీనితో పాటు వరదలు భూకంపాలు ప్రకృతి వైపరీత్యాలు విపత్తులు వచ్చినప్పుడు నగర ప్రజలకు అండగా ఉంటూ సేవలందించడం దీని విధి విధానాలు. ముఖ్యమంత్రి చైర్మెన్ గా ఉండి ఈ హైడ్రాకు ఒక కమిషనర్ ఉంటూ తన విధులను నిర్వర్తిస్తుంది. అయితే ఈ హైడ్రా ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ నేటి ప్రభుత్వము వెలుగులోకి తీసుకువచ్చి హైడ్రాకు క్యాబినెట్ ఆమోదం, గవర్నర్ రాజముద్ర తో మరిన్ని అధికారాలను కట్టబెట్టడంతో హైడ్రా విధులు మరింత విస్తృతం కానున్నాయి. ఈ హైడ్రా ఒక చట్టబద్ధ సంస్థగా ప్రభుత్వ ఆస్తులను, చెరువులను ,కుంటలను పరిరక్షించే వ్యవస్థగా చూడాల్సిన బాధ్యత పౌరులపై ఇక బలంగా ఉండబోతుంది.

హైడ్రా తో " హైరానా ?" ఎందుకంత ఆందోళనా?

హైడ్రా అనగానే ఎందుకంత హైరానా పడుతున్నారు ?హైడ్రా అనగానే ఎందుకంత ఆందోళన చెందుతున్నారు? హైడ్రా తో పేద, సామాన్య ప్రజలకు ఏమిటీ సమస్య? హైడ్రా చర్యలతో ఎవరికీ నష్టం? ఎవరికి లాభం !! హైడ్రా ఎవరికోసం... సంపన్నుల కోసమా ! పేదవారి కోసమా!! ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపు కోసమా? లేక బిల్డర్లను వెంచర్ ఓనర్లను భయపెట్టి తన 'దారి"కి తెచ్చుకోవడం కోసమా? అనేక అనేక ప్రశ్నలు ఈ నోటా ఆ నోట రావడమే కాక నేడు రాష్ట్రంలో విస్తృతంగా చర్చ సాగిస్తున్నాయి .నిజానికి హైడ్రా రాకతో కబ్జాదారుల గుండెల్లో గుబులు పుట్టుకుంటుంది. చెరువులను ,కుంటలను, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ స్థలాలను నిబంధనలకు విరుద్ధంగా లే. అవుట్ చేసి విక్రయించి సామాన్యులను నట్టేట ముంచారు. దీని మూలంగా హైడ్రా రాకతో సామాన్యులు ఆందోళన చెందాల్సి వచ్చింది. కబ్జాదారులు దర్జాగా తమ ఖజానా నింపుకున్నారు. చెరువులలో, ఎఫ్టీఎల్ ప్రాంతంలో, బఫర్ జోన్ స్థలాలలో నిర్మాణాలు చేపట్టకూడదనే నిబంధన ఎప్పటినుంచో ఉన్నప్పటికీ పట్టా భూముల సాకుతో యథే చ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టారు .దేనితో నగరంలోని పురాతన కాలం నాటి 5000 చెరువులకు గాను అన్ని కనుమరుగైపోయి కేవలం 935 చెరువులు మాత్రమే మిగిలి ఉన్నాయి. అందుకే వాటి రక్షణ కె" హైడ్రా" అవతరించింది.

' చెరువే ఆ ఊరికి " ఆదేరువు

చెరువు ఊరికి తల్లి లాంటిదని గ్రామీణ ప్రాంతంలో పెద్దలు చెబుతున్న మాట గ్రామంలో చెరువు ఉండి నీళ్లతో కళకళలాడితే ఆ గ్రామంలో పంటలకు సాగునీరు అందిం చడంతోపాటు సబ్బండ జీవరాశులకు దాహార్తిని తీర్చే జీవనదిగా ఉండేది బట్టలు బట్టలు ఉతకడం నుంచి పిల్లలు ఈత నేర్చుకోవడం తోపాటు పశువులకు దాహార్తిని తీర్చే నిలయాలుగా చెరువులు నిలిచేవి. అలాంటి చెరువుల పరిరక్షణ రక్షణ మనందరి బాధ్యతగా నిలవాల్సిన ఆవశ్యకత అవసరం ఇప్పుడు ఎంతైనా ఉంది.

చెరువు శిఖం, ఎఫ్టిఎల్, బఫర్ జోన్లు అంటే ఏమిటీ

ఒక చెరువుకు కట్ట ఉంటుంది ఆ కట్ట సామర్థ్యాన్ని బట్టి వర్షపు నీరు నిలువ ఉండే విధంగా లోతట్టు ప్రాంతం అంచనా వేసి ఆ కట్టకు అలుగు ఏర్పాటు చేస్తారు. వర్షం పడినప్పుడు చెరువు కట్టకు సమాంతరంగా నీళ్లు ఉన్న ప్రాంతమే చెరువు 'శిఖం'. ఈ శిఖం ప్రాంతం వర్షాలు పడుతున్న కొద్ది పెరిగే అవకాశం ఉంటుంది. దీనికోసం మరింత నీరు నిల్వ ఉండటం కోసం ఉండే ప్రాంతం ఎఫ్ టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్),దీని తర్వాత కూడా ఇంకా వర్షాలు ఎక్కువగా పడితే నీళ్లు వచ్చి నిల్వ ఉండటానికి అవకాశం ఉన్న ప్రాంతాన్ని' బఫర్ జోన్' గా పిలవబడు తుంది. అయితే చెరువు శిఖం మాత్రం ఆ చెరువు విస్తీర్ణాన్ని బట్టి ప్రభుత్వ భూమి గా ఉంటుంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాలు పట్టా భూములు గా ఉంటాయి. ఈ భూములను ప్రభుత్వాలు భూమిలేని పేదలకు పట్టాలిచ్చి వ్యవసాయం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది. కావున ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల లో కేవలం వ్యవసాయ మాత్రమే చేసుకోవాలి తప్ప ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. హైదరాబాదు నగరం మహానగరం గా విస్తరిస్తున్న సమయంలో చెరువులు కుషించకపోయి బఫర్ జోన్ ప్రాంతాలను సైతం పట్టాలు ఉన్నాయనే కారణంతో ఆ హక్కుదారులు అమ్మడం, నిర్మాణదారులు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం మూలంగా వెంచర్లు రావడం అక్రమ నిర్మాణాలు ఏర్పడడం చకాచకా జరిగిపోయాయి. కానీ చిన్న చెరువులు ఐదు ఎకరాల లోపు విస్తీర్ణం ఉంటే ఎఫ్టిఎల్ ప్రాంతం నుంచి 9 మీటర్ల వరకు బఫర్ జోన్ గా వదిలివేయాలి, 5 ఎకరాల పైన విస్తీర్ణం ఉన్న చెరువులకు ఎఫ్టిఎల్ ప్రాంతాల నుంచి 30 మీటర్ల వరకు బొఫర్ జోన్లుగా ప్రభుత్వం నిర్ధారించింది ఈ బఫెర్ జోన్ ప్రాంతంలో కానీ ఎఫ్టీఎల్ ప్రాంతంలో గాని ఎలాంటి నిర్మాణాలు చేపట్ట కూడదని నిబంధనలు విధించింది .ఇప్పుడు ఈ నిబంధనలు తుంగలో తొక్కి ఎవరైతే అక్రమ నిర్మాణాలు చేపట్టారో వారి గుండెల్లో 'హైడ్రా' అనే రైలు పరిగెడుతుంది.

హెచ్ఎండీ వెంచర్లకు 'హైడ్రా'తో ఎలాంటి ఇబ్బంది లేదు

హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారము ఎఫ్టీఎల్ , బఫర్ జోన్ వదిలిన వెంచర్లలో కొనుగోలు చేయడం మూలంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవు. 2013 హెచ్ఎం డీఏ ఏర్పడిన తర్వాత ఎవరైతే లే ఔట్లు చేసి బిల్డింగులు నిర్మించారో వారికి హైడ్రా ఎఫెక్టు ఉందా అనే ప్రశ్న తలెత్తుతుంది. నిబంధనల ప్రకారం కుంటలకు చెరువులకు నాళాలకు బఫర్ జోన్లు వదిలి చేసిన వెంచర్లలో ఓపెన్ ప్లాట్స్ కొనుగోలు చేయడం మూలంగా ఎలాంటి ఇబ్బం దులు కలగక పోవచ్చు. కానీ నిబంధనలు అతిక్రమించి చేసిన వెంచర్లలో కొనుగోలు చేస్తే తప్పక మూల్యం చెల్లిం చాల్సి వస్తుంది. కాబట్టి అలాంటి ప్రాజెక్టులలో కొనుగోలు చేసిన వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే జరగబోయే నష్టం నుంచి కొంతైనా బయటపడే అవకాశం ఉంది.

రియాల్టీ కి "హైడ్రా "ఎఫెక్ట్ తాత్కాలికమే...భవిష్యత్తు అంతా "బంగారమే"

హైడ్రా దూకుడుగా రావడంతో రియాల్టీకి కొంత ఎఫెక్ట్ ఉన్నప్పటికీ అది తాత్కాలిక మే అవుతుంది .ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులు హైడ్రా నిబంధనలకు లోబడి ఉన్నాయా? లేవా? అనే సందేహంతో ఇన్వెస్టర్లు ఆలోచిస్తున్నారే తప్ప హైదరా బాద్ రియాల్టీ కి ఎలాంటి డోకా లేదు. హైడ్రా మూలంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మరింత కొత్త పుంతలు తొక్కి మరింత జెన్యూన్ గా, 100 శాతం అన్ని అనుమతుల తో ఇన్వెస్టర్లకు 'భద్రత 'కల్పిస్తూ భవిష్యత్తు తరాలకు "భరోసా"గా నిలవనున్నది .ఇక్కడ పెట్టే పెట్టుబడులకు ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా ఉండే అవకాశం ఉండబోతుంది. కబ్జాలేని, ఎఫ్టీఎల్ కానీ, బఫర్ జోన్ బాధ లేకుండా ఉండే వెంచర్ల కోసం, ప్రాజెక్టుల కోసం కస్టమర్లు ఎదురు చూసి ఇన్వెస్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. గతంలో లాగా గుడ్డిగా కాకుండా ఒకటికి పది సార్లు లీగల్ ఒపీనియన్ తీసుకొని అన్ని అనుమతులు ఈ ప్రాజెక్టులకు ఉన్నాయా? లేవా? అని అన్వేషించి హైడ్రా నిబంధనల ప్రకారం ఈ వెంచర్ చేపట్టారా? లేదా అని చూసి ఆ తర్వాత ఇన్వెస్టర్లు ఇన్వెస్ట్ చేసే అవకాశాలు ఎక్కు వగా ఉన్నాయి. 'హైడ్రా' రాక తమ భవిష్యత్తు కోసమేనని, భవిష్యత్తు భవిష్యత్తు అంతా "బంగారమే "అంటూ చాలా మంది ఇన్వెస్టర్లు ఉత్సాహంతో ముందుకు వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కాబట్టి హైడ్రా నిబంధనలతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ లో ధరలు మరింత పెరుగుతాయే తప్ప తగ్గడానికి ఎలాంటి అవకాశం లేదు. కావున ఇన్వెస్టర్లు ఇప్పుడే తమ తమ పెట్టుబడులను పెట్టి లాభాలను పొందడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

పేదలకు అండగా ఉంటా...

- ప్రజా పాలనలోతన వాఖ్యలు తప్పని నిరుపిస్తే రాజీనామాతో పాటు
- ప్రాణాలను త్యాగం చేస్తా?
- ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణ రెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదారాబాద్ లోని పేద,మధ్య తరగతి ప్రజలు రెండు నెలలుగా నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని పేద కుటుంబం నుంచి వచ్చిన తాను స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ పదవి చేపట్టలేదని.. పేదలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో తనవాఖ్యలు తప్పని నిరుపిస్తే రాజీనామాతో పాటు ప్రాణాలను త్యాగం చేస్తానని సవాల్ విసిరారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇల్లు ఉంటుందా పోతుందా అనే భయంతో భోజనం కూడా సక్రమంగా చేయలేకపోతున్నరానీ, ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని గతంలో కోరానన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రస్తుత ప్రభుత్వంపై ఆరోపణలు బీఆర్ఎస్ చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ అవినీతి,అక్రమాలపై ఆరోపణలు చేస్తూ డైవర్ట్ పాలసీ రాజకీయాలు చేస్తూ ఈ రెండు పార్టీలు కాలయాపన చేయడం ద్వారా ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం లేనట్లు ఉందనీ అన్నారు. చెరువులను కబ్జా చేశారని చెబుతున్నారే తప్పితే ఎవరూ చేశారో చెప్పడం లేదనీ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎవరూ కబ్జా చేశారో చెప్పాలన్నారు.

ఉదాహరణకూ ప్రేమవతి పేటలో పెద్ద చెరువు 98ఎకరాల్లో ఉందనీ దీనిని కబ్జా చేసి గేటెడ్ కమ్యూనిటీ కట్టారంటున్నారుని.. అసలు గెటెడ్ కమ్యూనిటీ నిర్మాణానికి ఎట్లా అనుమతి ఇచ్చారో కనీసం తెలుసుకున్నారా అని నిలదీశారు. ఉస్మాన్ కుంట పేరును కూడా మార్చాడం నిర్మాణాలు జరుగుతున్న సంస్థ ప్రణీత్ ప్రణవ్ గ్రూవ్ పార్కా నామకరణం చేయడం ఎలా సాధ్యం ఈ ఉస్మాన్ కుంట చుట్టూ విల్లాలు కట్టారో ప్రభుత్వమే బాధ్యత వహించి పూర్తిగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

తెల్లాపూర్ చెరువు మ్యాప్లు ఎలా మాయమయ్యాయి... సర్వే పేరుతో మీటర్లు పెట్టగానే డబ్బులస్తాయని తెలిసి హైడ్రా డ్రామా షురూ చేశారన్నారు. అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోనీ వారి ఆస్తులు జప్తు చేసి అన్యాయంగా పేదల ఇల్లు కూల్చి రోడ్డున పారేసిన వారందరికీ సహాయం చేయాలని కోరారు. తన ఐదు సంవత్సరాల వేతనాన్ని తాను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని మీరందరూ ఇవ్వడానికి సిద్ధంగా ఉంటే తన సవాల్ను స్వీకరించాలన్నారు. నిజమైన ప్రజాపాలన చేయాలని చిత్తశుద్ధి ఉంటే చెరువుల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన బడా సంస్థ నిర్మాణాలు కూల్చివేస్తే వెంటనే రాజీనామా చేస్తానని చెప్పారు.

తాను పూర్తి ఆధారాలతో ఈ కింద పేర్కొన్న సంస్థల నిర్మాణాలు పూర్తి డొల్ల కాదని నిరూపించే సత్తా ప్రభుత్వానికి ఉందా అన్నారు. ఫీనిక్స్, ప్రణీత్ ప్రణవ్ గ్రూవ్, రాంకీ, సైబర్ సిటీ, వాసవి, రాజ్ పుష్ప, జయ భేరి, మైహోమ్స్, అపర్ణ చెరువులను కబ్జా చేసి నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూలిస్తే ప్రజా పాలన లేదంటే పైసల పాలనే అన్నారు. బీజేపీ నాయకుడిగా కాకుండా సాధారణ వ్యక్తిగా మాట్లాడుతున్ననానీ రాజకీయ నాయకుడు రాజీనామా చేస్తానంటే ప్రజలు తేలికగా చూస్తారనీ బహిరంగంగా నా ప్రాణం వదులుతానంటున్నానన్నారు. తాను ఆరోపించిన 30 కంపెనీలు తప్పు చేశాయని చెబుతున్నానని.. ఈ 30 కంపెనీలు తప్పు చేయలేదని ముఖ్యమంత్రి బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.



శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ సంతోష్ నగర్ లోని అంబా భవాని టెంపుల్ వద్ద టెంపుల్ చైర్మెన్ తోట కిట్టు ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు ఆరవ రోజైన బుధవారం శ్రీ సరస్వతి దేవి అమ్మ వారిగా భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లలకు ఉచిత నోట్ పుస్తకాల ను పంపిణి చేశారు. అనంతరం నిర్వహకులు భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమంను నిర్వహించారు. కమిటీ నిర్వహకులు నాగభూషణం, రాము, నరసింహారావు, రాజు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-నేరేడ్మెట్



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని లాల్ దర్వాజా క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతిష్టాపించిన అమ్మవారికి యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యూనియన్ సభ్యులు బి రమేష్ యాదవ్ మహేష్ సంతోష్ సతీష్ ప్రవీణ్ రమ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

రైస్ పుల్లింగ్ బిజినెస్ పేరుతో మోసాలు..


- ముగ్గురు అరెస్ట్
- వారి నుంచి రూ.25లక్షల నగదు, మరో రూ.2లక్షలవిలువైన ఏడుసెల్ఫోన్లు స్వాధీనం

నవతెలంగాణ-బేగంపేట్

రైస్ పుల్లింగ్ బిజినెస్‌తో కోట్ల రూపాయలు సంపాదించవచ్చని నమ్మించి ఓ వ్యక్తి నుంచి రూ.25 లక్షలు తీసు కుని మోసానికి పాల్పడిన ముగ్గురు సభ్యుల ముఠాను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మహం కాళి పోలీసులతో కలిసి అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.25లక్షల నగదు, మరో రూ.2 లక్షల విలువైన ఏడు సెల్ఫోన్స్ , రైస్ పుల్లింగ్ కు ఉపయోగించే రాగిపాత్రను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుదీంద్ర మీడియాకు వివరాలు వెల్లడించారు.

సికింద్రాబాద్ ఓల్డ్ అల్వాల్‌కు చెందిన పగిడిమర్రి శివ సంతోష్ కుమార్(43), ఏపీ చిత్తూరు జిల్లా కుప్పంకు చెందిన గుల్లూరు మంజునాథ్ రెడ్డి (38), కర్నాకట స్టేట్ బెంగుళూరు సిటీకి చెందిన ప్రతాప్ ఎస్ ఆర్ ఎలియాస్ రవీందర్ ప్రసాద్(44) ముగ్గురు కలిసి రైస్ పుల్లింగ్ బిజినెస్ తో కోట్ల రూపాయాలు సంపాదించవచ్చని , అందులో డబ్బులు పెట్టి నా, ఎలాంటి వస్తువును పెట్టినా రెట్టింపు అవుతాయంటూ అమాయకులను తమ వలలో వేసుకుని రైస్ పుల్లింగ్ పేరుతో మోసం చేసి డబ్బులు గడించాలని ప్లాన్ వేసుకున్నారు. అందుకు వీరు ఒక రాగి పాత్రను తయారు చేసి ఈ పాత్రకు సూపర్ పవర్స్ ఉన్నాయని, ఇందులో డబ్బులు పెడితే రెట్టిం పు అవుతాయంటూ నమ్మబలుకుతారు. దీనికి రూ.25లక్షల ఖర్చు అవుతుందని నమ్మించి , నమ్మిన వారి వద్ద లక్షల్లో డబ్బులు వసూలు ఉడాయిస్తున్నారు. ఇదే క్రమంలో ముఠా సభ్యుల్లో ఒకరైనా మంజునాథ్రెడ్డికి రాణిగంజ్‌కు చెందిన శశికాంత్‌తో అతని కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయం ఏర్పడింది. దీంతో మంజునాథ్రెడ్డి శశికాంత్ ను కలిసి తన వద్ద ఉన్న రాగి పాత్రను చూపించాడు.ఈ రాగిపాత్రకు అతీత శక్తులుఉన్నాయని, ఇందులో ఎలాంటి వస్తులు పెట్టినా డబ్బు పెట్టినా అది రెట్టింపు అవుతుందని ఈ పాత్ర ద్వారా రైస్ పుల్లింగ్ బిజినెస్ పేరుతో ఈ పాత్రద్వారా కోట్ల రూపా యలు సంపాదించవచ్చని నమ్మించాడు.ఈ రాగి పాత్రలను డీఆర్డీఓలో మాత్రమే తయారు చేస్తారని,ఇలా తయారు చేసిన రైస్ పుల్లింగ్ రాగి పాత్రలను అప్రెచెస్ అండ్ రీసెర్చ్" అనే కంపెనీ ద్వారా విక్రయిస్తున్నట్లు చెప్పాడు. ఒక్కో పాత్ర కొనుగోలు చేయాలంటే రూ. 25లక్షలుచెల్లించాలని సూచించాడు. అటు తరువాత మంజునాథ్ సికింద్రాబాద్లోని గ్రాండ్ మినర్వా హెూటల్‌కు పగిడిమర్రి శివ సంతోష్ కుమార్‌ను రప్పించాడు.హెూటల్‌కు వచ్చిన పగిడిమర్రి శివ సంతోష్ కుమార్ తనను తాను సదరు కంపనీ ఉద్యోగిగా శశికాంత్‌కు పరిచయంచేసుకున్నాడు. అతనితో పాటు వచ్చిన రవీందర్ ప్రసాద్‌ను డీఆర్డీఓ సైంటిస్టుగా పరిచయం చేశారు. ఈ పాత్ర నాణ్యతను డీఆర్ డీఓలో ఉన్న స్కానర్ ద్వారా మాత్రమే పరీక్షిస్తారని, మీకు ఈ పాత్రనాణ్యతను డీఆర్డీఓ లో టెస్టింగ్ చేయించి అందజేస్తామని చెప్పి ఈ పాత్ర కావాలంటే రూ.25లక్షలు చెల్లించాలని చెప్పారు. ఇది నమ్మిన శశికాంత్ ఈనెల 6న సికింద్రాబాద్ రాణిగంజ్లోని బాంబే హెూటల్ లేన్‌లో నిందితుడు శివ సంతోష్ కుమార్‌ను కలిసి అతనికి రూ.25 లక్షలు చెల్లించాడు.అయితే తనకు డీఆర్డీఓ నుంచి క్యూఆర్ కోడ్ స్కానర్ ఇవ్వకపోవడంతో శశికాంత్ నిందితుడు శివ సంతోష్ కుమార్‌ను స్కానర్ విషయమై నిలదీశాడు.దీంతో స్కానర్ పొందాలంటే అదనంగా మరో రూ.23లక్షలు చెల్లించాలని అపుడే మీరు స్కానర్ పొంది రైస్ పుల్లింగ్ బిజినెస్‌ను చేయగలరని చెప్పడంతో తాను మోసపోయానని గుర్తించిన శశికాంత్ మహంకాళి పోలీసులకు ఫిర్యాదుచేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి దర్యాప్తు చేపట్టారు. మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురామ్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సైదులు తమ టీంలతో కలిసి నిందితులను సికింద్రాబాద్‌లో అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.25లక్షల నగదు, మరో రూ.2లక్షల విలువ చేసే ఏడు సెల్ఫోన్లు, రైస్ పుల్లింగ్‌కు ఉపయోగించే రాగి పాత్రను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

51 సంవత్సరాలుగా దుర్గా పూజా




- బెంగాలీ కల్చరల్ అసోసియేషన్..

నవ తెలంగాణ-బంజారా హిల్స్...

51 సంవత్సరాలుగా బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దుర్గా పూజా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రధాన కార్యదర్శి రంజిత్ పాల్ తెలిపారు. బుధవారం బంజరాహిల్స్ లోని బంజారా ఫంక్షన్ హాల్లో శ్రీశ్రీ దుర్గా పూజా వేడుకలను ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి సబ్యసాచీ ఘోష్, అక్టోబర్ 13వ తేదీ వరకు జరిగే ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు.

వారు మాట్లాడుతూ... బెంగాలీలు అత్యంత వైభవంగా నిర్వహించేది దుర్గా పూజా ఉత్సవాలు అన్నారు. అనంతరం బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రంజిత్ పాల్ మాట్లాడుతూ... 1984లో హైదరాబాదుకు వచ్చిన బెంగాలీలు ఈ ఉత్సవాలను ప్రారంభించారని తెలిపారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ అసోసియేషన్ ఇప్పుడు దుర్గా పూజతో పాటు పలు సాంస్కృతిక, సాహిత్య, సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందన్నారు. దీంతో ప్రసిద్ధి సంస్థగా ఎదిగిందన్నారు. సంప్రదాయ, ప్రామాణిక బెంగాలీ వాతావరణాన్ని తీసుకురావడానికి కోల్‌కతా నుంచి శిల్పులు, కళాకారులను ఆహ్వానించామన్నారు. ఇలా తెలంగాణలో ఏ బెంగాలీ అసోసియేషన్ చేయలేదన్నారు. ఇది మొదటిసారి అన్నారు. పండాల్‌ను కోల్‌కతా నుంచి వచ్చిన శిల్పులు బెంగాల్ సంప్రదాయ శైలిలో అలంకరించారని తెలిపారు.

ఈ ఉత్సవాలలో బెంగాల్ నుంచి వచ్చిన కళాకారులు సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలతో అలరించ నున్నారు.మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు వరకు అమ్మవారికి భోగం సమర్పిస్తారన్నారు. ఈ భోగం ప్రసాదం రూపంలో భక్తులకు అందిస్తున్నామని చెప్పారు. ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయని తెలిపారు. కోల్‌కతా, ముంబై నుంచి వచ్చిన ప్రముఖ కళాకారులు, గాయకులు ప్రదర్శనలు ఇవ్వనున్నారని చెప్పారు. ఈ సందర్భంగా బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ పాన్ మాట్లాడుతూ... బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ బెంగాలీలు, జంట నగరాల్లోని ఇతర కమ్యూనిటీల మధ్య సోదరభావం, స్నేహభావం, సహకారాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఉన్న ప్రీమియం క్లబ్ అన్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డాక్టర్ త్రిషీతా ముఖర్జీ,ఇతర సభ్యులు పాల్గొన్నారు.



మేడ్చల్ లో ఘనంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు

మేడ్చల్ లో ఘనంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు

నవ తెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండలంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని పూడూరు గ్రామంలోని శివ్వంపేట పోచమ్మ- మైసమ్మ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.కాగా దుర్గామాత విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మేడ్చల్ పట్టణంలోని శ్రీ గడి మైసమ్మ అమ్మవారు ఏడవ రోజు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూలా నక్షత్రం రోజున అమ్మవారు భక్తులకు సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిస్తారని అలకాపురి శ్రీ విద్యా శక్తి పీఠం వ్యవస్థాపకులు దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ నారాయణం చక్రవర్తి శర్మ భక్తులకు తెలియజేశారు. ఏడవరోజైన బుధవారం సరస్వతి అమ్మవారికి ఇష్టమైన రాజశ్యామల యాగాన్ని విద్యాపీఠం లో నిర్వహించారు. నవతెలంగాణ -నాగోల్.



జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీలో దుర్గామాత మండపాలను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సందర్శిం ప్రత్యేక పూజలు నిర్వహించారు.
నవతెలంగాణ-బడంగ్‌పేట్

'ఫుట్ స్క్రీనింగ్ పరీక్షలతో తగిన చికిత్స'



నవతెలంగాణ-సిటీబ్యూరో

మధుమేహ బాధితులకు కాళ్ల తొలగించాల్సిన అవస రం లేకుండా.. ముందుగానే ఫుట్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుంటే తగిన చికిత్సలతో నయం చేయవచ్చని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వాస్క్యులర్ సర్జరీ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. నెల రోజుల పాటు 500 మంది మధుమేహ బాధితులకు ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఉచితంగా ఫుట్ స్క్రీనింగ్ పరీక్షలు చేయనుంది. ఆస్పత్రి ప్రాంగణంలో మీడియాకు డాక్టర్ జ్ఞానేశ్వర్ వివరాలు వెల్లడించారు. ఈ సేవలను వినియోగించుకోవాలనుకునేవారు 9010100536 నెంబరుకు ఫోన్ చేయడం ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. అక్టోబర్ 22 నుంచి నవంబరు 20వ తేదీ వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు ఈ ఆఫర్ ఉంటుందనీ, ఇంకా అదనపు పరీక్షలు అవసరమైతే వాటిమీద 50శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ఈ పరీక్షలు చేయించు కోవడానికి మధుమేహ బాధితులు ఎవరైనా అర్హులే అనీ, అయితే తాజాగా మధుమేహం బయటపడినవారి కంటే నాలుగైదేండ్లుగా దీంతో బాధపడుతున్న వారికైతే వెంటనే బయటపడుతుందని తెలిపారు. ఇప్పటికే కాళ్లలో కొంత ఇబ్బందులు ఉన్నవారు కూడా ఈ పరీక్షలు చేయించు కోవచ్చు అని తెలిపారు. ఈ సమావేశంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.సుష్మారాణి, మార్కెటింగ్ ఏజీఎం వేదాంతం రవికుమార్, విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ ఉదయ్ లాల్, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ కె.ఉషారాణి, కన్సల్టెంట్ ప్లాస్టిక్, రీకన్‌స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ అనురాగ్ చిత్రాన్ని, కన్సల్టెంట్ పోడియాట్రీ డాక్టర్ వి.రాజశేఖర్, కన్సల్టెంట్ జనరల్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ బి.సజన్ కుమార్ పాల్గొన్నారు.

c m y k

బిజినెస్

ఒక్క పూటలోనే ఆనందం ఆవిరి

= సెన్సెక్స్ 167 పాయింట్ల పతనం



ముంబయి : వరుస నష్టాల నుంచి ఉపశమనం లభించిందని భావించిన ఇన్వెస్టర్ల ఆనందం ఒక్క పూటలోనే ఆవిరయ్యింది. ఆరు సెషన్లలో భారీ నష్టాలను చవి చూసిన మార్కెట్లు.. మంగళవారం రాణించగా.. బుధవారం తిరిగి ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ భయాలకు తోడు ఆర్బీఐ కూడా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించడం ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని దెబ్బతీసింది. మార్కెట్లు ఉదయం లాభాల్లోనే సాగినప్పటికీ.. చివరి గంటలో అమ్మకాలు ఊపందుకున్నాయి. దీంతో బీఎస్ఈ సెన్సెక్స్ 167 పాయింట్లు కోల్పోయి 81,467కు పరిమితమయ్యింది. ఇంట్రాడేలో 82,319 గరిష్టాన్ని తాకిన సూచీ.. మరో దశలో 250 పాయింట్లు పైగా నష్టపోయింది. నిఫ్టీ 31 పాయింట్ల నష్టంతో 24,981 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30లో ఐటీసీ, నెస్లే ఇండియా, రిలయన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్అండ్‌టీ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉండగా.. టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.65 శాతం నష్టపోయింది. నిఫ్టీ 50లో 31 స్టాక్స్ రాణించాయి. బాంకింగ్, ఎఫ్ఎంసీజీ రంగాలు నష్టాలను చవి చూశాయి. రియాల్టీ 2.15 శాతం, ఫార్మా 2.04%, ఆటోమొబైల్ 0.82 శాతం చొప్పున రాణించాయి.

ఆల్‌కార్గో గతి ధరల పెంపు

ముంబయి : ఉత్పత్తులు, సరుకు రవాణ సప్లయి చెయిన్ మేనేజ్‌మెంట్ సంస్థ ఆల్‌కార్గో గతి లిమిటెడ్ (ఇంతక్రితం గతి) తన ఎక్స్‌ప్రెస్ డిస్ట్రిబ్యూషన్ సేవల ధరలను పెంచుతున్నట్టు ప్రకటించింది. పెంచిన ధరలు 2025 జనవరి 1వ తేది నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. సగటు సాధారణ ధర పెరుగుదల (జీపిఐ) 10.2 శాతంగా ఉంటుందని వెల్లడించింది. గతిని 2019లో ఆల్‌కార్గో లాజిస్టిక్స్ కొనుగోలు చేసిన తర్వాత చేస్తున్న మొదటి ధరల సవరణ అని పేర్కొంది. ద్రవ్యోల్బణం, నియంత్రణ, భద్రతా చర్యలకు సంబంధించిన పరిపాలనా వ్యయాలను పరిగణనలోకి తీసుకుని పెంపును చేపట్టినట్లు ఆ కంపెనీ డిప్యూటీ ఎండీ కేతన్ కులకర్ణి తెలిపారు.

ప్రాంతీయ భాషా కంటెంట్ ఈ ఏడాది పండగ షాపింగ్‌కు ఇంధనం

హైదరాబాద్: పండగ సీజన్ పూర్తి ఊపులో ఉండడంతో, మెటా పండగ పోకడలపై తన అధ్యయనంలో గుర్తించిన విషయాలను వెల్లడించింది. ప్రముఖ వినియోగదారు పరిశోధన ప్లాట్‌ఫారమ్‌లలో ఒకటైన కన్స్యూమర్ ఇన్‌సైట్స్ ప్లాట్‌ఫారమ్ జీడబ్ల్యుఐ ద్వారా సెప్టెంబరులో మెటా ద్వారా నిర్వహించిన అధ్యయనం, ఈ ఏడాది పండగ షాపింగ్ పోకడలను అర్థం చేసుకునేందుకు అవకాశం కల్పించింది. మెటాలో యాడ్స్ బిజినెస్ (ఇండియా) డైరెక్టర్ మరియు హెడ్ అరుణ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఏఐ, క్విక్-కామర్స్‌ని స్వీకరించడం, మైక్రో ఇన్‌ఫ్లుయెన్సర్‌ల వృద్ధి, ప్రాంతీయ ప్రాబల్యంతో భారతదేశంలో పండుగ షాపింగ్ పోకడలు నాటకీయంగా మారుతున్నాయని అధ్యయనం స్పష్టంగా చూపిస్తుంది. పండగ కొనుగోళ్లను ప్రభావితం చేయడంలో భాషా కంటెంట్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది.

ఫోన్‌పేతో ఐసిఐసిఐ బ్యాంక్ భాగస్వామ్యం

హైదరాబాద్: ఫోన్‌పే యాప్‌లో తన ప్రీ-అప్రూవ్డ్ కస్టమర్లకు యూపీఐలో తక్షణ క్రెడిట్‌ను అందించడం కోసం ఆ సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకున్నామని ఐసిఐసిఐ బ్యాంక్ నేడు ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా లక్షలాది మంది ఐసిఐసిఐ బ్యాంక్ ప్రీఅప్రూవ్డ్ కస్టమర్లు ఫోన్‌పే యాప్‌లో షార్ట్ టర్మ్ క్రెడిట్ లైన్‌ను తక్షణమే యాక్టివేట్ చేసుకుని, యూపీఐ లావాదేవీలను సజావుగా, సురక్షితమైన పద్ధతిలో చేసుకోవడం కోసం దీనిని ఉపయోగించుకోవడానికి వీలవుతుంది. బ్యాంక్ యూపీఐలో ?2 లక్షల వరకు క్రెడిట్ లైన్‌ను 45 రోజుల రీపేమెంట్ తో ఇచ్చేందుకు సిద్ధమైంది. పండగ సీజన్ లో ఎలక్ట్రానిక్స్, ట్రావెల్, హోటల్ బుకింగ్స్, బిల్ పేమెంట్లు లాంటి ఎన్నో అధిక ధర వస్తువులను కొనే శక్తిని కస్టమర్లకు ఇచ్చేలా ఈ సౌకర్యాన్ని ప్రకటించింది. ఐసీఐసీఐ బ్యాంక్ ప్రొడక్ట్ హెడ్ నీరజ్ ట్రాయిషావాలా దీనిపై మాట్లాడుతూ, "లక్షలాది మంది కస్టమర్లకు సాఫీగా, సులభంగా క్రెడిట్ సౌకర్యం కల్పించడానికి ఫోన్‌పేతో జట్టు కట్టడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని, ఫోన్‌పేలో తమ పండగ షాపింగ్ అవసరాలకోసం పేమెంట్లు చేసేందుకు మా ఐసీఐసీఐ బ్యాంక్ ప్రీ-అప్రూవ్డ్ కస్టమర్లు తక్షణమే క్రెడిట్ లైన్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు.

క్లెయిమ్ సెటిల్‌మెంట్ అగ్రస్థానంలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్

హైదరాబాద్: ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ Q1-FY2025కి 99.35% క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిని ప్రకటించింది, ఇది దేశంలోని అన్ని జీవిత బీమా కంపెనీలలో అత్యధికం. ముఖ్యంగా, సగటు క్లెయిమ్ సెటిల్‌మెంట్ టర్న్‌రౌండ్ సమయం కేవలం 1.2 రోజులు గా వుంది. అలాగే, ఈ కాలంలో కంపెనీ సెటిల్ చేసిన డెత్ క్లెయిమ్‌ల మొత్తం విలువ రూ. 381.24 కోట్లు. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ సర్వీస్ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ శ్రీ అమిష్ బ్యాంకర్ మాట్లాడుతూ, "లైఫ్ ఇన్సూరెన్స్ అనేది సంపాదిస్తున్న సభ్యుడు లోకాన్ని వదిలి పోయినప్పుడు కుటుంబానికి ఆర్థిక భద్రతను అందించే ఉత్పత్తి. అందువల్ల, మేము ప్రతి క్లెయిమ్ ను అత్యంత జాగ్రత్తగా మరియు వేగంగా ప్రాసెస్ చేస్తాము. Q1-FY2025కి సంబంధించి మేము వ్యక్తిగత డెత్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తి 99.35%ని కలిగి ఉన్నాము మరియు నాన్-ఇన్వెస్టిగే టివ్ డెత్ క్లెయిమ్‌ను సెటిల్‌మెంట్ చేయడానికి తీసుకున్న సగటు సమయం కేవలం 1.2 రోజులు. పరిశ్రమలో అత్యుత్తమమైన వాటిలో కూడా మా క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియో అత్యుత్తమమైనదని మేము విశ్వసిస్తున్నాము.

టిడబ్ల్యుఎస్ ఇయర్‌బడ్స్‌ను విడుదల చేసిన అర్బన్

హైదరాబాద్: దేశీయంగా అభివృద్ధి చెందిన ప్రముఖ సాంకేతిక బ్రాండ్ అయిన అర్బన్ ఇప్పుడు అర్బన్ స్మార్ట్ బడ్స్ టిడబ్ల్యుఎస్ ఇయర్‌బడ్స్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఆన్-కేస్ బ్లూటూత్ కాలింగ్, అడ్రస్ బుక్ కాన్ఫిగరేషన్ మరియు డయలర్ ప్యాడ్ ఫంక్షన్‌తో భారతదేశపు మొట్టమొదటి ట్రూ వైర్‌లెస్ ఇయర్‌బడ్స్ గా ఇది అవతరించింది. అర్బన్ స్మార్ట్ బడ్స్ టిడబ్ల్యుఎస్ ఇయర్‌బడ్‌లు అధునాతన నాయిస్ క్యాన్సిలేషన్ (ఏఎన్సి ం ఈఎన్సి)తో 3 అంకితమైన ఏఎన్సి మోడ్‌లు, పెద్ద 1.47" హెచ్ డి ఎల్ఈడి డిస్‌ప్లే అత్యుత్తమ సౌండ్ క్వాలిటీ మరియు టెక్-అవగాహన ఉన్న కస్టమర్‌ల రోజువారీ అనుభవాన్ని మెరుగుపరచడానికి కనెక్ట్ చేయబడిన స్మార్ట్ యాప్ ఆధారిత మల్టీ-ఫంక్షనాలిటీతో వస్తాయి. ఈ ఇయర్‌బడ్‌లు నిపుణులు, గేమర్‌లు, ఆరోగ్యాభిలాషులు మరియు సంగీత ప్రియులకు అనువైనవి. అర్బన్ స్మార్ట్ బడ్స్ టిడబ్ల్యుఎస్ ఇయర్‌బడ్‌లు రూ. 2499/- ప్రారంభ ధరతో అందుబాటులో ఉన్నాయి.

హైదరాబాద్‌లో జెడ్ఎస్ కొత్త కార్యాలయం ఏర్పాటు

హైదరాబాద్ : గ్లోబల్ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్, టెక్నాలజీ సంస్థ అయినా జడ్ఎస్ హైదరాబాద్‌లో తన సరికొత్త కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. రాయదుర్గ్ నాలెడ్జ్ సిటీలోని సలార్‌పురియాలో ఏర్పాటు చేసిన ఈ ఆఫీసు ఎండ్ టు ఎండ్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ) ఆఫర్‌లను అందించే వ్యూహాత్మక భాగస్వామి కోసం పెరుగుతున్న క్లయింట్ అవసరాలను తీర్చనుందని జడ్ఎస్ ప్రాంతీయ మేనేజింగ్ ప్రిన్సిపాల్ మోహిత్ సూద్ పేర్కొన్నారు. ఇక్కడి తమ కార్యాలయం జడ్ఎస్ క్లయింట్‌లకు సలహా సేవలు, నిర్వహించబడే కార్యకలాపాలు, ప్లాట్‌ఫారమ్ అభివృద్ధి, కార్యకలాపాలు, నైపుణ్యాన్ని పెంపొందించడం వంటి వాటితో సహాయం చేస్తుందన్నారు. స్థానిక ప్రతిభకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందన్నారు.

కొందరికే...పరిహారం

= పంట నష్టం అంచనాల్లో సగానికి సగం కోత
= తొలుత 6 లక్షల ఎకరాలు
= చివరికి 3 లక్షల ఎకరాల్లోపు



అమరావతి : ఇటీవలి వరదలకు పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం అందించాల్సిన సాయంలో సగానికి కోత పడింది. హడావుడి ఎన్యూమరేషన్, మూడవ వంతు (33 శాతం)పైన నష్టం కనిపించాలన్న నిబంధన.. ఈ రెండింటి వలన రైతులకు సర్కారు ప్రకటించిన వరద సాయాన్ని లక్షల మంది మంది రైతులు కోల్పోవాల్సి వచ్చింది. ప్రభుత్వం అందించామన్న సాయంలో కూడా సరైన రికార్డులు, గుర్తింపు లేక వాస్తవంగా పంటలు సాగు చేసి నష్టపోయిన కౌలు రైతుల్లో అత్యధికులకు అన్యాయం జరిగింది. ఆగస్టు చివరిలో, సెప్టెంబర్ మొదట్లో వాయుగుండం వలన 19 జిలాల్లో పంటలను భారీ వర్షాలు, వరదలు ముం చెత్తాయి. వాగులు, వంకలు, డ్రైన్లతో పాటు కృష్ణా, గోదావరి నదులకూ భారీగా వరదలొచ్చి లక్షల ఎకరాల్లో పంటలను ముంచాయి. అనూహ్య వరదలన్న రాష్ట్ర ప్రభుత్వం, రైతులకు ప్రత్యేక సాయం ప్రకటిం చింది. ఆ పరిహారం చాలదని రైతులు, కౌలు రైతులు డిమాండ్ చేస్తున్నారు. సర్కారు వరికి ఎకరానికి రూ.10 వేలు ప్రకటించగా, రూ.25 వేలివ్వాలని, పత్తి, మిర్చి, తోటలకు కనీసం ఎకరానికి రూ.50 వేలు కోరుతన్నారు. అయితే ప్రభుత్వం సాయాన్ని పెంచకపోగా తానిస్తానన్న పరిహారాన్ని సైతం పంటలు నష్టపోయిన రైతులందరికీ ఇవ్వలేదు.

అంత వ్యత్యాసమా?

కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర బృందాలకు రాష్ట్ర సర్కారు సమర్పించిన నివేదికల్లోనూ ,ముఖ్యమంత్రి నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో దాదాపు ఆరు లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం సంభవించిందని పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ సక్రమంగా జరిగితే నష్టం ఇంకా పెరిగేది. కానీ విచిత్రంగా నష్టపోయిన పంటల విస్తీర్ణం మూడు లక్షల ఎకరాలకు తగ్గింది. వ్యవసాయ పంటల విషయానికే వస్తే ఎన్యూమరేషన్ నాటికి 5.93 లక్షల ఎకరాలని అంతర్గతంగా తేల్చారు. తీరా ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేసేదగ్గరకొచ్చేసరికి అమాంతం 2.90 లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. రెండు లక్షల మంది రైతులకే బ్యాంక్ ఖాతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేశారు. వీరిలో కూడా సాంకేతిక కారణాల వలన వేలాది మంది రైతులకు పేమేంట్ జరగలేదని సమాచారం.

అందుకే..

పంట నష్టాలపై ప్రభుత్వం హడావిడి చేసింది. దాంతో క్షేత్ర స్థాయి సిబ్బంది వాస్తవ నష్టాలను నమోదు చేయకుండా ఆదరాబాదరగా ప్రభుత్వానికి నివేదికలు పంపారు. పారదర్శకత పాటించలేదు. లబ్ధిదారుల జాబితాలను బహిరంగంగా వెల్లడించ లేదు. అసలు తమ పేరు ఉందో లేదో చెప్పేనాథుడు లేడు. ఎక్కడైనా రైతులు ఆందోళన చేస్తే ఆధార్ నెంబర్ బేస్‌గా అరకొర సమాచారం ఇస్తున్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్లో 33 శాతం, అంతకంటే ఎక్కువ పంట నష్టం జరిగితేనే పరిహారం ఇస్తామన్న స్పష్టత ఇవ్వలేదు. కానీ అంతర్గతంగా ఇచ్చిన గైడ్‌లైన్స్‌లో మాత్రం ఆ నిబంధనను అమలు చేయాలని ఆదేశించారు. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎస్‌డిఆర్ఎఫ్) రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలన్నారు. దాంతో లక్షల మంది రైతులు ప్రభుత్వ పరిహారాన్ని కోల్పోయారు. బుడమేరు, ఏలేరు, కృష్ణా, గోదావరి నదులకు పోటెత్తిన వరదలకు, భారీ వర్షాల వలన డెల్టాలలో డ్రైన్ల ముంపునకు ప్రధానంగా వరి పంట నీట మునిగింది. వారం పది రోజులు నీటిలోనే వరి చేలున్నాయి. దిగుబడి బాగా తగ్గుతుందని రైతులు వాపోతున్నారు. పత్తి, ఇతర పంటల విషయంలోనూ అంతేనంటున్నారు. కానీ ఎన్యూమరేషన్ అధికారులు నీరు తీస్తే పంటలకు అంత డ్యామేజి ఉండదంటూ పరిహారానికి అనర్హులను చేశారని రైతులు ఆవేదన చెందుతున్నారు.

చార్జీల మోత.. ప్రయాణికులకు వాత..

= ఊపందుకున్న ఆన్‌లైన్ బస్సు రిజర్వేషన్‌లు
= టికెట్‌ల ధరలు పెంచేసిన ప్రయివేట్ ఆపరేటర్లు
= ఆందోళనలో ప్రయాణికులు

రాజమహేంద్రవరం : దసరా పండుగ రద్దీ ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుంతోంది. ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు యాజమాన్యాలు ప్రజల ప్రయాణ అవసరాలను అవకాశంగా తీసుకొని యథేచ్ఛగా నిలువు దోపిడీ చేస్తున్నాయి. ఉపాధి కోసం ఇతర పట్టణాల్లో స్థిరపడిన వారు పండుగల నేపథ్యంలో తిరిగి తమ స్వస్థలాలకు రావడం పరిపాటి. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ రిజర్వేషన్లు ఊపందుకున్నాయి. ఇప్పటికే రైళ్ల రిజర్వేషన్లు ఖాళీలు లేవు. ప్రయివేట్ బస్సులలో రిజర్వేషన్‌ల కోసం ప్రయాణికులు ఆపరేటర్లను ఆశ్రయిస్తున్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 300లకుపైగా ప్రయివేట్ ఆపరేటర్లు ఉన్నారు. విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు తదితర ముఖ్య పట్టణాలకు బస్సుల రాకపోకలకు టికెట్లను విక్రయిస్తుంటారు. ఈ బస్సులన్నీ కాంట్రాక్టు క్యారేజీ కావటంతో ఫిక్స్‌డ్ ఛార్జీల నిబంధనలు వర్తించవు. దీంతో డిమాండ్ ఆధారంగా ప్రయివేట్ ఆపరేటర్లు అమాంతం ధరలు పెంచేశారు. ప్రయివేట్ బస్సుల ఆపరేటర్లపై పర్యవేక్షణ కొరవడడంతో ప్రయాణికుల జేబులకు చిల్లు పడుతోంది. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం- కాకినాడకు సాధారణ ఛార్జీలు రూ.750 కాగా.. ప్రస్తుతం రూ.1500కు పెంచారు. స్లీపర్ రూ.1000 నుంచి ఒక్కసారిగా రూ.2000కు చేరింది. ఏసి స్లీపర్‌కు రూ.2500 వరకు వసూలు చేస్తున్నారు. రాజమహేంద్రవరం నుంచి విజయవాడకు ఆర్‌టిసి ఛార్జీ రూ.350 కాగా ప్రయివేటు బస్సులకు రూ.1000 చెల్లించాల్సి వస్తోంది. రాజమహేంద్రవరం నుంచి విశాఖపట్నానికి ఆర్‌టిసి ఛార్జీలు రూ.440 కాగా, ప్రయివేట్ ట్రావెల్స్ రూ.1500 వసూలు చేస్తున్నాయి. ఒక్కొక్క టికెట్టు ధరకు అదనంగా మూడు రెట్లు వసూలు చేయడంతో ఒక కుటుంబంపై రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకు భారం పడుతోంది. ఏసి స్లీపర్ బస్సులకు రూ.10 వేల వరకూ అదనపు భారం పడుతోంది. ఛార్జీల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఏసి స్లీపర్ రిజర్వేషన్‌కు రూ.2500

ఏసి స్లీపర్ ఒక్కొక్క టికెట్టుకు రూ.2500 డిమాండ్ చేస్తున్నారు. సాధారణ రోజుల్లో ఈ టికెట్టు ధర రూ.1500 మాత్రమే. ఒక్కసారిగా వెయ్యి రూపాయలకు పెంచారు. మా కుటుంబ సభ్యులకు హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి టికెట్లు బుక్ చేశాను. నాలుగు టికెట్లపై రూ.4 వేల భారం పడింది.కె.రామారావు, విశ్రాంత ఉద్యోగి, ఆర్యాపురం, రాజమహేంద్రవరం

జ్యోత్స్నకు అశ్రునివాళి

= భౌతికకాయాన్ని సందర్శించిన వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు



విజయవాడ : రాజస్థాన్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన గుళ్లపల్లి జ్యోత్స్నకు బుధవారం పలువురు ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు, న్యాయమూర్తులు, న్యాయవాదులు నివాళు లర్పించారు. ఆమె భౌతికకాయం ముంబయి నుండి విమానంలో బుధవారం ఉదయం 7.15 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంది. జ్యోత్స్న భర్త, ఐలు అఖిల భారత వర్కింగ్ ప్రెసిడెంట్, ఏపి బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ కూడా ఈ విమానంలో వచ్చారు. అనంతరం అక్కడి నుండి భౌతికకాయాన్ని విజయవాడలోని సీతారాంపురం సన్‌రైజ్ ఆస్పత్రి పక్కవీధిలోగల జ్యోత్స్న స్వగృహానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, పలువురు న్యాయవాదులు అంబులెన్స్‌లో తీసుకొచ్చారు. భౌతికకాయం పై ఐద్వా, సిపిఎం పతాకాలను కప్పి ప్రజల సందర్శనార్థం ఉంచారు.

సీపీఐ(ఎం) ఏపీ నేతలు, ఎంఎల్‌ఎల నివాళి

జ్యోత్స్న భౌతికకాయాన్ని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, బి.తులసీదాస్, మంతెన సీతారాం, డి.రమాదేవి, కె.సుబ్బరావమ్మ, పార్టీ రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.స్వరూపరాణి, జయరాం, ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు, ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు, ఎంఎల్ఎలు గద్దె రామమోహనరావు, బొండా ఉమామహేశ్వరరావు, బోడే ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ, వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ తదితరులు ఆమె భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఐలు జాతీయ ఉపాధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లూరి మాధవరావు, బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథరెడ్డి, ఏపి హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.చిదంబరం తదితరులు జ్యోత్స్న భౌతికకాయంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. జోత్స్న భర్త సుంకర రాజేంద్ర ప్రసాద్, కుమారులు అశీష్, అనీష్, కోడళ్లు ప్రీతి, శాయి ప్రశాంతి తదితరులకు సానుభూతి తెలియజేశారు.

నేడు ఎస్ఆర్ఐ ఆస్పత్రికి భౌతికకాయం అప్పగింత

జ్యోత్స్న భౌతికకాయాన్ని వైద్య పరిశోధనల నిమిత్తం గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలకు అప్పగిస్తామని కుటుంబసభ్యులు తెలిపారు. ఇంటి వద్దకే మెడికల్ కళాశాల వైద్య సిబ్బంది వచ్చి తీసుకెళ్లనున్నారని చెప్పారు.

సీపీఐ(ఎం) నేత గోవిందరావుకు మాతృవియోగం

శ్రీకాకుళం : సీపీఐ(ఎం) శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు మాతృమూర్తి మహాలక్ష్మి (87) బుధవారం వేకువజామున మృతి చెందారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె తీవ్ర అస్వస్థతకు గురికావడంతో రాగోలులోని జెమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి విషమించడంతో మృతి చెందారు.

ఆమె అంత్యక్రియలు స్వగ్రామం కోటబొమ్మాళి మండలం జగన్నాథపురంలో నిర్వహించారు. మహాలక్ష్మికి కుమారులు గోవిందరావు, రామారావు, కుమార్తెలు పద్మావతి, ధనలక్ష్మి, శర్వాణి ఉన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి, కె.మోహనరావు, జి.సింహాచలం, జిల్లా కమిటీ సభ్యులు కె.నాగమణి, పి.తేజేశ్వరరావు, ప్రజా, కార్మికసంఘాల నాయకులు, కార్యకర్తలు మహాలక్ష్మి భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. మహాలక్ష్మి మృతికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

= ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

పల్నాడు : వచ్చే ఏడాది జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని, విద్యావంతులు చైతన్యవం తంగా వ్యవహరించి తమ ప్రతినిధులను ఎన్నుకోవాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కేంద్రాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి విజయ్ కుమార్‌తో కలిసి లక్ష్మణరావు బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు చెందిన అర్హత కలిగిన ఓటర్లు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు చేసుకోవాలని, నవంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గత ఆరేళ్ల పిడిఎఫ్ ఎమ్మెల్సీగా పెన్షనర్లు, ఉపాధ్యాయులు, రైతులు, కార్మికులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తాను చేసిన పోరాటాలు, సాధించిన ఫలితాలు ఆయా వర్గాలకు మేలు చేశాయన్నారు. అనేక ఉద్యమాలలో పాల్గొని అరెస్టు అయినట్లు గుర్తు చేశారు. శాసన మండలిలో ప్రజావాణిని వినిపించామని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి మాట్లాడుతూ.. ప్రజా, కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై పోరాడే పిడిఎఫ్ అభ్యర్థికే యుటిఎఫ్ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్, సహాధ్యక్షులు ఎం.మోహనరావు, కోశాధికారి జె.వాల్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ దేవి అలంకరణలో దుర్గమ్మ

= కుటుంబ సభ్యులతో కలిసి పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

విజయవాడ : విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు బుధవారం అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమిచ్చారు. ఈ నేపథ్యంలో దుర్గమ్మకు పట్టు వస్త్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి సమర్పించారు. ఆయనకు దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి కెఎస్.రామారావు, ఆలయ అధికారులు, వేద పండితులు శాస్త్రోక్తంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు. పండితులు వేదాశీర్వచనం అందజేశారు. దర్శనం అనంతరం మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ ఈ ఏడాది వినూత్నంగా సేవా కమిటీ సభ్యులను నియమించి యాత్రికులకు సేవలందించామని తెలిపారు. సందర్శకులకు సౌకర్యాలు, ఏర్పాట్లపై కలెక్టర్ సృజన, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు నిరంతర పర్యవేక్షించారు. మీడియా పాయింట్ వద్ద కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం తెల్లవారుజామున 12.50 గంటల నుంచే యాత్రికులకు అమ్మవారి దర్శనం కల్పించామని తెలిపారు. మూలా నక్షత్రం రోజు రద్దీ దృష్ట్యా సందర్శకులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని, రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, మున్సిపల్ తదితర శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని చెప్పారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ నాటి నుండి పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

సచివాలయంలో సర్వజన బతుకమ్మ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో బుధవారం సర్వజన బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వీటిలో సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హోదాలను మరిచి ఐఏఎస్ అధికారులు మొదలు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వరకు ఉత్సాహంగా పూల పండుగ బతుకమ్మ వేడుకను నిర్వహించారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్‌తో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు.

రాష్ట్రవ్యాప్తంగా 'ఆపరేషన్ బుడమేరు'

= ఆక్రమణలపై మూడు శాఖలతో సర్వే
= రాజధాని నిర్మాణానికి భారీగా రుణ సేకరణ
= పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ వెల్లడి



అమరావతి : నదులు, చెరువుల ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 'ఆపరేషన్ బుడమేరు' నిర్వహించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. బుధవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి, నగరాల అభివృద్ధి తదితర అంశాలపై వివరించారు. బుడమేరు వాగు తరహాలో ఇకపై రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ నష్టం రాకుండా చూసేందుకు కసరత్తు ప్రారంభించినట్లు చెప్పారు. ఇప్పటికే నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఆపరేషన్ బుడమేరులో భాగంగా నీటిపారుదల శాఖ, పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖలతో ఆక్రమణల్పై సర్వే నిర్వహిస్తున్నట్లు నారాయణ చెప్పారు. త్వరలోనే సర్వే నివేదికలు అందుతాయని, అనంతరం తదుపరి కార్యాచరణపై నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. పబ్లిక్, ప్రయివేటు భాగస్వామ్యంతో పట్టణాలు, నగరాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. అన్ని పట్టణాల్లో తాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలపైనా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. 2027 నాటికి అన్ని ప్రాంతాల్లో ఇంటికో కుళాయిని ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పారిశుధ్య నివారణ, మురుగునీటి శుద్ధి కార్యక్రమాలపైనా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.

అమరావతిపై ప్రత్యేక దృష్టి

రాజధాని అమరావతి నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ఈ అంశాన్ని ప్రత్యేకంగా తీసుకున్నట్లు తెలిపారు. 2027 చివరి నాటికి అన్ని నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ నిర్మాణాలకు గతంలోనే దాదాపు 48 వేల కోట్ల రూపాయల టెండర్లు పిలిచామని, ప్రస్తుతం వాటిని పూర్తిచేసేందుకు ఐదు నుంచి 10 శాతం అధిక వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు కాకుండా హడ్కో, ప్రపంచబ్యాంకు, జైకా, ఎబిబిపి నుంచి రుణాలు సేకరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

ఐకానిక్ టవర్లలోనే సిఎం కార్యాలయం

కొత్తగా నిర్మించే ఐకానిక్ టవర్లలోనే సిఎం కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. మొత్తం ఐదు భారీ టవర్లను నిర్మించనున్నామని, అందులో ముఖ్యమంత్రి ఉండే టవర్‌లో 54 అంతస్తులు ఉంటాయని చెప్పారు. మిగిలిన టవర్లలో 46 అంతస్తులు ఉంటాయన్నారు. సచివాలయానికి సంబంధించిన కార్యదర్శులు, అధికారులతో పాటు, అన్ని శాఖల అధిపతుల కార్యాలయాలు కూడా ఈ టవర్లలోనే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల పనుల కోసం వచ్చే వారికి ఎక్కడెక్కడో తిరిగే శ్రమ తప్పుతుందన్నారు. వీటి నిర్మాణాలను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

వరదల నివారణకు నెదర్లాండ్స్ డిజైన్లు

రాజధాని ప్రాంతంలో వరదలను నివారించడానికి, నీటి ఒత్తిడిని తట్టుకునేందుకు నెదర్లాండ్స్ సిఫార్సులు, డిజైన్లను అమలు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. దీనికోసం 200 సంవత్సరాల నాటి వరద డేటాను అధ్యయనం చేస్తున్నట్లు చెప్పారు. ఈ డిజైన్లు నెలాఖరులోగా ఖరారవుతాయన్నారు. వీటిలో ఆరు రిజర్వాయర్ల నిర్మాణం, వరద నీరు ఎక్కువగా వచ్చినా తట్టుకునే నిల్వ సామర్థ్యం వంటివి కూడా ఉంటాయని చెప్పారు.అమరావతి నిర్మాణానికి సంబంధించి పాత టెండర్లను రద్దు చేసి, కమిటీ నివేదిక మేరకు కొత్తగా పిలువనున్నట్లు తెలిపారు. నెలాఖరులోగా ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని, డిసెంబర్‌లోగా కొత్త టెండర్లను ఖరారుచేసి జనవరి నుంచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.